# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 27, మార్చి 2026 | 16 పేజీలు






2 లో..

# ధర్మ నిరతికి నిలువుటద్దం శ్రీరాముడు

సత్య స్వరూపుడుగా ప్రసిద్ధిగాంచిన శ్రీరామ చంద్రుడు



**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** శ్రీరామనవమి వేడుకలకు ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఆలయాలు ముస్తాబయ్యాయి. అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో సీతారాముల కల్యాణాన్ని నిర్వహించేందుకు ఆలయాల కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తి గావించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా తగిన ఏర్పాట్లు చేశారు. సీతారాముల కల్యాణం సందర్భంగా పలువురు దంపతులు పీటలపై కూర్చోనున్నారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ కళ్యాణం జరగనుంది. భక్తులు కన్నుల విందుగా తిలకించేందుకు సిద్ధమవుతున్నారు. శ్రీ కోదండ రామస్వామి, ఆంజనేయస్వామి తదితర దేవాల యాలలో శ్రీరామనవమి వేడుకలు అంబరాన్ని అం టే ఎలా నిర్వహించేందుకు నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు.

- త్రేతా యుగంలో జన్మించిన శ్రీరాముడు
- రావణుని సంహరించి అయోధ్యలో పట్టాభిషిక్తుడైన రాముడు
- సమిష్టి ప్రయోజనాలకు ప్రాధాన్యత
- శ్రీరామనవమి వేడుకలకు ఆలయాలు ముస్తాబు

2 లో..



రామ రామ.... శ్రీరామ పేరుతో పట్టణంలో

# వైన్స్ షాప్

## దేవుళ్ల పేరుతో పెట్టకూడదుంటున్న బీజేపీ నేతలు...

## శ్రీ రామ నవమి వేళ చర్చనీయాంశం

**సూర్యాపేట బ్యూరో, (ప్రభాతవార్త) :** మద్యం దుకాణాలకు దేవుళ్ల పేర్లు పెట్టడం సరికాదని బీజేపీ నేతలు అసెంబ్లీలో ప్రశ్నిస్తున్న నేపథ్యంలో సూర్యాపేట పట్టణంలో ప్రధాన రహదారిపై కొత్తగా ప్రారంభమైన శ్రీరామ వైన్స్" ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. దేవుళ్ల పేర్లను వ్యాపారాల కోసం, ముఖ్యంగా మద్యం దుకాణా లకు ఉపయోగించడం సరికాదని బీజేపీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. గత రెండు రోజులుగా తెలంగాణ అసెం బ్లీలో అధికార, ప్రతిపక్షాల మధ్య దేవుళ్ల పేర్లు, ఫోటోల విని యోగంపై వాగ్వాదం జరుగుతున్న తరుణంలో ఈ ఘటన మరింత ప్రాధాన్యత సంతరిం చుకుంది. ఇప్పటికే మైసమ్మ, ఎల్లమ్మ, రేణుక, నరసింహ, వెంకటేశ్వర వంటి దేవతల పేర్లు కొన్ని వ్యాపార సంస్థలకు ఉండటం సాధారణమైపోయి నప్ప టికీ, శంకర్ విలాస్ సెంటర్ లో ఉన్న శ్రీరామ" పేరును మద్యం దుకాణానికి పెట్టడం మాత్రం భక్తుల మనోభావాలను దెబ్బతీస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

2 లో..




# చదువుతోనే కుటుంబాలు బాగుపడతాయి

**ప్రతి ఒక్కరూ పిల్లలను చదివించాలి**

**రాష్ట్ర రోడ్లు, భవనాలుసినిమాటోగ్రశాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



నల్గొండ ప్రతినిధి. ప్రభాతవార్త మార్చి 26

నల్గొండ నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే నంబర్ వన్ గా తీర్చిదిద్దుతానని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా, కనగల్ మండల కేంద్రంలో

# జనగణనలో తప్పులు దొర్లొద్దు

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

జనాభా లెక్కింపు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఖచ్చితత్వంతో పని చేయాలని జిల్లా కలెక్టర్, ప్రధాన జనాభా గణన అధికారి అనురాగ్ జయంతి స్పష్టం చేశారు. జనగణన-2027 ఫేజ్-1 గృహాల జాబితా, గృహ గణన నిర్వహణలో భాగంగా గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నూతనంగా ఎంపికైన టెక్నికల్ అసిస్టెంట్లు, జనాభా లెక్కల ఛార్జ్ క్లర్క్‌లకు నిర్వహించిన చివరి రోజు శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన దేశ



2వ పేజీలో..

అభివృద్ధి ప్రణాళికలకు పునాది అని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల రూపకల్పన, నిధుల కేటాయింపు, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలు జనగణన డేటాపై ఆధారపడి ఉంటాయని వివరించారు. అందువల్ల ప్రతి ఇంటి

# ధర్మనిరతికి నిలువుటద్దం శ్రీరాముడు

## మొదటి పేజీ తరువాయి..

హరే రామ నామ సంకీర్తనతో ఆలయాలు మారుమోగుతాయి. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలలోని ప్రధాన ఆలయాలు సైతం శ్రీరామనవమి వేడుకలకు ముస్తాబయ్యాయి. విద్యుత్ దీపాలతో ఆలయాలను ఆకర్షణీయంగా అలంకరించారు. శ్రీరామచంద్రుడు వసంత ఋతువులు చైత్ర శుద్ధ నవమి రోజు జన్మించాడు. కర్కాటక లగ్నంలో అభిజిత్ ముహూర్తంలో మధ్యాహ్నం 12 గంటల సమయంలో కౌసల్య శ్రీరాముడికి జన్మనిచ్చింది. శ్రీరాముడు త్రేతాయుగంలో జన్మించాడు. 14 సంవత్సరాలు అరణ్యవాసం చేసిన అనంతరం రావణ సంహారం అనంతరం శ్రీరాముడు సీతా సమేతంగా అయోధ్యలో పట్టాభిషిక్తుడైనాడు. ఇదంతా చైత్రమాసం శుద్ధ నవమి రోజు జరిగిందని ప్రజల విశ్వాసం. శ్రీ సీతారాముల కళ్యాణం కూడా అదే రోజు జరిగింది. వాల్మీకి రాసిన రామాయణం ప్రకారం అయోధ్యకు రాజైన దశరథుడికి ముగ్గురు భార్యలు. కౌసల్య, సుమిత్ర, కైకేయి. సంతానం లేకపోవడంతో రాజ్యానికి వారసులు ఉండరని దశరథుడు భావించాడు. ఈ నేపథ్యంలో వశిష్ట మహాముని దశరథ రాజుకు పుత్ర కామేష్టి యాగం చేయమని సలహా ఇచ్చాడు. ఋశ్యశృంగ మహామునికి యజ్ఞాన్ని చేయమని బాధ్యతలను అప్పగించాడు. వెంటనే దశరథుడు యజ్ఞ యాగాలు చేయించారు. యజ్ఞానికి తృప్తి చెందిన అగ్నిదేవుడు పాయసంతో నిండిన ఒక పాత్రను దశరథుడికి ఇచ్చాడు. సదరు పాయసం భార్యలకు ఇవ్వమన్నాడు. దశరథుడు అందులో సగభాగం మొదటి భార్య కౌసల్యకు రెండో సగభాగం చిన్న భార్య అయిన కైకేయి కి ఇచ్చాడు. వారిద్దరూ వారి వాటాల్లో సగం మిగిల్చి రెండో భార్య అయిన సుమిత్రకు ఇచ్చారు. కొద్ది కాలానికి వారు గర్భం దాల్చారు. నవమి రోజు మధ్యాహ్నం కౌసల్యకు రాముడు జన్మించాడు. కైకేయికి భరతుడు సుమిత్రకు లక్ష్మణ, శత్రుజ్ఞ లు జన్మించారు. శ్రీరాముడు ధర్మ సంస్థాపనార్థం అవతరించిన శ్రీ మహావిష్ణువు ఏడవ అవతారం. రావణుని అంతమొందించేందుకు అవతరించాడు. జ్యోతి శాస్త్రం పరిశోధనల ప్రకారం శ్రీరాముడు క్రీస్తుపూర్వం శాలివాహన శకం 5114 సంవత్సరం జనవరి 10వ తేదీన జన్మించి ఉండవచ్చని భావిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని భద్రాచలం లో సీతారాముల కళ్యాణం ఉత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా జరుపుతారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కళ్యాణాన్ని తిలకిస్తారు. ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను వారికి కళ్యాణం సందర్భంగా సమర్పిస్తారు. భద్రాచలం శ్రీ కోదండ రామస్వామి ఆలయాన్ని విద్యుత్ దీపాల కాంతులతో అలంకరిస్తారు. రామాయణాన్ని పారాయణం చేస్తారు. శ్రీరాముడితో పాటు సీతాదేవిని, లక్ష్మణుడు, ఆంజనేయ స్వామిని కూడా ఆరాధిస్తారు. శ్రీరామనవమి వేసవికాలం లో వస్తుంది. వేసవికాలం లో సూర్యుడు ఉత్తరార్ధ గోళానికి చేరువగా వస్తాడు. సూర్యుడు రాముడు జన్మించిన సూర్యవంశానికి ఆరాధ్యుడుగా చెబుతారు. శ్రీరాముడు మాటమీద నిలబడే వ్యక్తిగా ప్రసిద్ధిగాంచాడు. తండ్రి, పినతల్లి కైకేయికి ఇచ్చిన మాట కోసం 14 సంవత్సరాలు వనవాసం చేశాడు. ఈ నేపథ్యంలోనే రాముడిని రఘు రాముడని, రఘునాథుడని, రఘుపతి, రాఘవేంద్రుడని తదితర పేర్లతో పిలుస్తారు. ముఖ్యంగా రామాయణం రామనవమిలలో సూర్యుని ఆరాధనకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. రవి అంటే సూర్యుడు. అత్యున్నత విలువలను పాటించి తనను తాను దైవంగా మలుచుకున్నాడు శ్రీరామచంద్రుడు. శ్రీరామచంద్రుని అస్తిత్వానికి మూలాధారం ధర్మం. సంఘర్షణ ఏర్పడిన ప్రతిసారి వ్యక్తిగత ప్రయోజనం కంటే సమిష్టి ప్రయోజనానికి ప్రాధాన్యత ఇచ్చి తన గమనాన్ని దైవత్వం వైపు నడిపించాడు శ్రీరాముడు. తన సౌఖ్యం కంటే ప్రజాభిప్రాయానికి విలువనిచ్చి ప్రాణసమానురాలైన సీతను పరిత్యధించి రాజ ధర్మాన్ని నిలబెట్టాడు. సమాజంలో ధర్మాన్ని కాపాడి శాంతిని నెలకొల్పటానికి తాటక నుంచి రావణుని వరకు లోకకంటకులను సంహరించి వీర ధర్మాన్ని రక్షించాడు. అరణ్యవాసంలో భరతునికి చేసిన ఉపదేశంలో రాజ్యాభివృద్ధికి తోడ్పడే ఆర్థిక సూత్రాలని గమనిస్తే రాముని పరిపాలన సామర్థం ఆర్థిక వనరుల నిర్వహణ అర్థం అవుతుంది. పరిపాలకులు ఎలా ఉండాలో రాముడు భరతుడికి వివరించాడు. ధర్మ విరుద్ధమైన సంపద వినాశనానికి దారితీస్తుందని రావణాసురుని సంపద నిరూపించింది. కామాన్ని ధర్మబద్ధంగా ఎలా అనుభవించాలో రాముడి ఆదర్శ జీవితం అందరికీ నేర్పిస్తుంది. సీతాదేవికే అంకితమై ఏకపత్నివ్రతాన్ని పాటించాడు. ధర్మం కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధపడటం, రామరాజ్యం అంటే ఎలా ఉండాలో వివరించిన ఆదర్శవంతుడు శ్రీరాముడు. అందరికీ ఆదర్శం శ్రీరామచంద్రుడి జీవితం.

# రామ రామ.... శ్రీరామ పేరుతో పట్టణంలో వైన్స్ షాప్

## మొదటి పేజీ తరువాయి

### బీజేపీ నేతల ఆగ్రహం

ఈ అంశంపై స్పందించిన బీజేపీ నాయకులు, హిందూ సంప్రదాయాల్లో అత్యంత పవిత్రమైన శ్రీరాముని పేరును మద్యం దుకాణానికి ఉపయోగించడం అనుచితమని పేర్కొన్నారు. వెంటనే ఆ పేరును మార్చాలని, లేదంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. దేవుళ్ల పేర్లను వాణిజ్య ప్రయోజనాల కోసం వినియోగించడం ఆపాలని కోరారు.

### అధికారులపై విమర్శలు

ఇలాంటి పేర్లతో లైసెన్సులు ఎలా మంజూరు అవుతున్నాయన్న ప్రశ్నలు కూడా ఎదురవుతున్నాయి. షాప్‌కు అనుమతులు ఇచ్చిన అధికారులపై నిర్లక్ష్య ఆరోపణలు వినిపిస్తున్నాయి. లైసెన్సింగ్ ప్రక్రియలో పేర్ల పరిశీలన జరగదా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

### హిందువులు అసంతృప్తి

స్థానిక భక్తులు ఈ పరిణామంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. శ్రీరామ నవమి సందర్భంగా మద్యం దుకాణాలు ఎలాగూ మూసివేస్తారు.కానీ మిగతా రోజుల్లో ఈ వైన్స్ షాప్ కళకళలాడుతుంది.ఇది ఆధ్యాత్మిక విలువలకు విరుద్ధమని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఈ వివాదంపై అధికారులు ఎలా స్పందిస్తారో అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ప్రజల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని షాప్ పేరు మారుస్తారా? లేక ఇదే విధంగా కొనసాగుతుందా? అన్నది వేచి చూడాల్సి ఉంది. ప్రస్తుతం ఈ అంశం సోషల్ మీడియాలో కూడా వైరల్ అవుతూ చర్చకు దారి తీస్తోంది.

# చదువుతోనే కుటుంబాలు బాగుపడతాయి

## మొదటి పేజీ తరువాయి..

6 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అంతేకాక కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ చదువు ద్వారానే కుటుంబాలు బాగుపడతాయని ,అభివృద్ధి సాధ్యమని, అందువల్ల ప్రతి ఒక్కరు తప్పకుండా పిల్లలను చదివించాలని కోరారు. నల్గొండ జిల్లా కేంద్రంలో 150 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాలను నిర్మించామని, అలాగే నర్సింగ్ కళాశాల నిర్మాణం డిసెంబర్ లోపు పూర్తి చేస్తామని, చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో భాగంగా 20 కోట్ల రూపాయలతో న్యాక్ బిల్డింగ్ నిర్మించి మొదటి అంతస్తు పూర్తి చేశామని, అక్కడ మహిళలకు కూడా శిక్షణ ఇస్తున్నామని, సెట్విన్ ద్వారా 2500 మంది మహిళలకు వివిధ రకాల శిక్షణ కార్యక్రమాలు ఇస్తున్నామని, అంతేకాక 80 కోట్ల రూపాయల వ్యయంతో ఏటీసీ కేంద్రాన్ని నిర్మించడం జరిగిందని, వీటన్నిటి ద్వారా చదువుకున్న యువత స్వయం ఉపాధి పొందవచ్చని మంత్రి తెలిపారు.తమ సొంత నిధులతో ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా నల్గొండలో జూనియర్ కళాశాల కట్టించడం జరిగిందని, అంతేకాక బొట్టు గూడా ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ తరహాలో నిర్మించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. మహిళలు సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఆదాయం పొందవచ్చు అని తెలిపారు. కన గల్ మండల అభివృద్ధికి తన వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని, 8కోట్ల రూపాయలతో పుసుగోడు లిఫ్ట్ ఇరిగేషన్, కాంచనపల్లి, రేగట్ట లిఫ్ట్ ఇరిగేషన్లు చేపట్టడం జరిగిందని మొత్తం 50 కోట్ల రూపాయలతో మూడు లిఫ్ట్ ఇరిగేషన్లు ఏర్పాటు చేస్తున్నామని ,కనగల్ నల్గొండ మధ్య పరిశ్రమలను ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, కోటి 20 లక్షల రూపాయలతో కనగల్ మండల కేంద్రంలో గోడౌన్ ఏర్పాటు చేస్తున్నామని, మరో 16 కోట్లతో షెడ్ నిర్మిస్తు న్నామని ,ఏప్రిల్ మొదటి వారంలో కనగల్ లో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించి కనగల్ అభివృద్ధికి అవసరమైన చర్యలపై సమీక్షి స్తామని మంత్రి తెలిపారు. అంతకుముందు మంత్రి ధర్వేశిపురం లో రేణుక ఎల్లమ్మ తల్లి దర్శనం చేసుకోవడమే కాక ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా ధర్వేశిపురం ఎల్లమ్మ దేవాలయం అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ మాట్లాడుతూ మండల కేంద్రంలో 6 కోట్ల రూపాయలతో జూనియర్ కళాశాల నిర్మించడం సంతోషకరమని, తమ ప్రభుత్వం వచ్చాక రేషన్ కార్డులతో పాటు, సన్న బియ్యం తో పాటు, ఆరు గ్యారంటీలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ కనగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల చుట్టుపక్కల ప్రాంతాల గ్రామీణ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని, ప్రస్తుతం 62 మంది ఉన్న ఈ జూనియర్ కళాశాల గ్రాంట్ కళాశాల భవన నిర్మాణం తర్వాత తప్పనిసరిగా పెరుగుతుందన్నారు. మండలంలో ట్రాక్టర్లు, ఆర్ సి సి భవనాలు ఉండి ఇందిరమ్మ ఇండ్ల కు దరఖాస్తు చేసుకున్న వారి జాబితాను రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎమ్ డి కి సమర్పించడం జరిగిందని, అక్కడి నుండి ఆదేశాలు వచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటామన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ తో పాటు, లంచ్ కూడా ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. మే చివరి నాటికి నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్ బిసీ కాలనీ వద్ద చేపట్టిన మహిళ పెట్రోల్ పంపు నిర్మాణాన్ని పూర్తి చేస్తామని, దీనివల్ల ఎస్ హెచ్ జి మహిళలకు ఉపాధి దొరుకుతుందన్నారు. నల్గొండ ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దస్రు నాయక్,కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు మాట్లాడారు. స్థానిక సర్పంచ్ ,ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.



# జనగణనలో తప్పులు దొర్లొద్దు

## మొదటి పేజీ తరువాయి..

వివరాలను పూర్తి స్థాయిలో, నిజాయితీగా నమోదు చేయడం అత్యంత కీలకమని తెలిపారు. టెక్నికల్ అసిస్టెంట్లు డిజిటల్ పరికరాల వినియోగంలో నైపుణ్యం సాధించి, సేకరించిన డేటాను వెంటనే సిస్టమ్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఫీల్డ్‌లో ఎదురయ్యే సమస్యలను వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవాలని చెప్పారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రతి కుటుంబాన్ని కవర్ చేస్తూ ఎవరూ మిగలకుండా గృహాల జాబితా రూపొందించాలని ఆదేశించారు. జనగణన సమయంలో ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి వ్యక్తిగత సమాచార గోప్యతను కాపాడాలని, ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రాక్టికల్‌గా అమలు చేసి పనితీరులో ప్రతిబింబింపజేయాలని చెప్పారు. అనంతరం టెక్నికల్ అసిస్టెంట్లు కంప్యూటర్లలో నిర్వహిస్తున్న పనితీరును కలెక్టర్ స్వయంగా పరిశీలించి, డేటా ఎంట్రీ విధానం, యాప్ వినియోగంపై సూచనలు అందించారు. శిక్షణ అనంతరం ఫీల్డ్ స్థాయిలో సమర్థవంతంగా పనిచేసి జిల్లాను రాష్ట్రంలో ఆదర్శంగా నిలపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గణాంక అధికారి వెంకటరమణతో పాటు ఇతర విభాగాల అధికారులు, శిక్షణార్థులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 26



ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. గురువారం కలెక్టరేట్ తన ఛాంబర్ లో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో ప్రాజెక్టుల భూసేకరణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉదయ సముద్రం, మాధ ఎడవల్లి, శివన్నగూడెం, అంబ భవాని, డిండి, నక్కలగండి, ఏకేబియర్, పెండ్లి పాకల చింతచెట్టు తండా తదితర ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులను తక్షణమే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న అన్ని సాగునీటి మరియు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రాజెక్టుల వారీగా పురోగతిని సమీక్షిస్తూ, భూసేకరణ, పునరావాసం (ఆర్ అండ్ బి), పరిహారం చెల్లింపుల అంశాల్లో ఎలాంటి ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

భూసేకరణ ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించి, రైతులకు సమయానికి పరిహారం చెల్లించాలని స్పష్టం చేశారు. ప్రాజెక్టులు పూర్తయితే వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని, రైతులకు ప్రత్యక్ష లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ఆర్ !! ఆర్ కాలనీల్లో మౌలిక వసతులు పూర్తిస్థాయిలో కల్పించాలని, పునరావాసం పొందిన కుటుంబాలకు అవసరమైన అన్ని సదుపాయాలు అందించాలి. విభాగాల మధ్య సమ న్వయం పెంపొందించి పనులను వేగవంతం చేయాలని చెప్పారు. ప్రతి వారం పురోగతి నివేదికను సమర్పించాలని, నిర్దేశించిన గడువులోపు పనులు పూర్తి చేయాలి. ఈ సమావేశంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, చందూరు ఆర్డీవో శ్రీదేవి, దేవరకొండ ఆర్డిఒ రమణారెడ్డి, ఇతర అధికారులు, ఇరిగేషన్ అధికారులు హాజరయ్యారు.

# తీయని పలకరింపు"తో మానవతా సందేశం

## శ్రీ సరస్వతి పాఠశాల విద్యార్థుల ఆదర్శ ఫీల్డ్ ట్రిప్




నకిరేకల్, ప్రభాతవార్త .మార్చి 26: నకిరేకల్ పట్టణంలోని శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ తొమ్మిదో తరగతి విద్యార్థులు తమ తెలుగు పాఠ్యాంశంలో ఉన్న ఇల్లిందల సరస్వతి దేవి "తీయని పలకరింపు" పాఠ్యాన్ని ఆచరణలో అనుభవిస్తూ ఒక ప్రత్యేక ఫీల్డ్ ట్రిప్ నిర్వహించారు. ఈ పాఠ్యాంశంలో వృద్ధుడు గంగాధర్ రావు కుటుంబ ఆదరణ లేక వృద్ధాశ్రమాన్ని ఆశ్రయించాల్సిన పరిస్థితి వివరించబడుతుంది. ఈ నేపథ్యాన్ని గ్రహించిన విద్యార్థులు వృద్ధులను వృద్ధాశ్రమాలకు పంపకుండా, వారిని ప్రేమతో ఆదరించాల్సిన అవసరాన్ని తెలుసుకున్నారు. ఈ సందేశాన్ని ఆచరణలో చూపిస్తూ విద్యార్థులు నకిరేకల్ పట్టణంలోని తాటికల్ లయన్స్ ట్రస్ట్ వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సరస్వతి పాఠశాల వారి సహకారంతో నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేసి, వారిని "అమ్మమ్మ", "తాతయ్య" అని ఆప్యాయంగా పలకరించారు. విద్యార్థుల ప్రేమాభిమానాలకు ఆకర్షితులైన వృద్ధులు వారిని తమ మనవళ్లు, మనవరాళ్లుగా భావించి ఆశీర్వదించారు. ఈ ఫీల్డ్ ట్రిప్ విద్యార్థుల్లో మానవతా విలువలను పెంపొందించడంలో పాఠ్యాంశాన్ని జీవనంతో అనుసంధానం చేయడంలో కీలకపాత్ర పోషించింది. ఈ కార్యక్రమం పాఠశాల కరస్పాండెంట్ మారుపాక నర్సయ్య ఆధ్వర్యంలో జరిగింది. తెలుగు ఉపాధ్యాయుడు తండు అనిల్ కుమార్ , ఏవో సురేష్ సహకారంతో కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో నకిరేకల్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్ పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను పూర్తి చేయడంలో కాంగ్రెస్ విఫలం



నార్కెట్ పల్లి ప్రభాతవార్త మార్చి 26: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు, హామీలు అంటూ ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఇచ్చిన హామీలను పూర్తి చేయలేకపోయిందని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుత బడ్జెట్ సమావేశాలు గత సంవత్సరం లాగానే ఉన్నాయని ఎటువంటి మార్పులు చేర్పులు లేవని, కేవలం అంకెల గారడీ గానే మారిందని అన్నారు. రైతులను రాజులుగా చేస్తామని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి ప్రస్తుత బడ్జెట్లో నల్లగొండ జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి సంబంధించినటువంటి ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఎక్కువగా కేటాయింపులు చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఇరిగేషన్ శాఖ మంత్రి నల్లగొండ జిల్లా వాసి అయినప్పటికీ నల్లగొండ జిల్లాకు నిధులు కేటాయించలేదని, బ్రాహ్మణ వెల్లంల, ఐటిపాముల దిండి శ్రీశైలం సొరంగం వంటి పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయని దీనివల్ల సాగునీరు, త్రాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ హయాంలో ప్రారంభించిన టువంటి ఇరిగేషన్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించారు కానీ ప్రస్తుత బడ్జెట్లో ఎటువంటి నిధులు కేటాయించకపోవడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోతాయని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో మహిళలకు అభయహస్తం రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, పెన్షన్లు, పేదవారికి పింఛన్లు, సన్న బియ్యం కి బోనస్, ధాన్యానికి మద్దతు ధర ఇస్తామని వాగ్దానాలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. కెసిఆర్ పాలనలోనే సుభిక్షంగా ఉన్నామని భావన ప్రజలకు కలిగిందని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు తప్పక బుద్ధి చెప్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో నిధుల కేటాయింపులు కేవలం మసిపూసి మారేడు కాయ చేసినటువంటి భావనను కల్పిస్తున్నాయని, ప్రజలు వీటన్నిటిని గమనిస్తున్నారు, ఇప్పటికైనా ముఖ్యమంత్రి ప్రజాపాలనపై దృష్టి సారించాలి కానీ అంకెల గారడీ మానుకుని ప్రజా అభివృద్ధిపై దృష్టి పెడితే బాగుంటుందని అన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి , కొండూరు శంకర్, దోసపాటి విష్ణుమూర్తి, వాజిద్ అలీ, కర్నాటి ఉపేందర్, తరాల బలరాం, వెంకటేశ్వర్లు, నరసింహ, సురేందర్ రెడ్డి, బలరాం, సైదులు, ఆంజనేయులు, సాయి, చిక్కుల యాదగిరి పాల్గొన్నారు.

# గాలికుంటు టీకాలను వినియోగించుకోవాలి



నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 26: పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు వేయించాలని జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జీవి. రమేష్ తెలిపారు గురువారం నార్కెట్ పల్లి మండలంలోని దాసరి గూడెం గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని తనిఖీ చేసి మాట్లాడారు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని సూచించారు. గాలికుంటు వ్యాధి అత్యంత ప్రమాదకరమైనది అని ఈ వైరస్ వలన పశువుల ఆరోగ్యం దెబ్బతిని పాల ఉత్పత్తి తగ్గి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని తెలిపారు. కార్యక్రమంలో నార్కెట్పల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్ ఏ . రవి నాయక్, సిబ్బంది ఎండీ . రియాజుద్దీన్ ఎల్ ఎస్ ఏ , ఓఎస్ రియాజ్, గోపాల మిత్రులు సిహెచ్ . వెంకన్న, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి క్రీడలలో ప్రతిభచాటిన సోలిడార్ బదిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు



కొండమల్లేపల్లి, మార్చి 26, ప్రభాతవార్త: తెలంగాణ సోలిడార్ బదిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు గుజరాత్ రాష్ట్రంలోని అమ్మదాబాదులో ఇటీవల నిర్వహించిన జాతీయస్థాయి క్రీడలలో పాల్గొని పథకాలు సాధించారు. ఆల్ ఇండియా స్పోర్ట్స్ కౌన్సిల్ ఆఫ్ ది డేఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పోటీలలో తెలంగాణ నుండి 19 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనగా సోలిడార్ తెలంగాణ బదిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు 11 మంది విజయం సాధించారు. ఇందులో ఇద్దరు గోల్డ్ మెడల్, ముగ్గురు సిల్వర్ మెడల్, మరో ఆరుగురు బ్రౌన్ మెడల్ సాధించారు. ఐ. రాజశేఖర్ హై జంపులో గోల్డ్ మెడల్, కె. అజయ్ హేమర్ త్రోలో గోల్డ్ మెడల్, ఎం. శివ ట్రిపుల్ జంపులో సిల్వర్ మెడల్, పి. చిన్నారి, ఎన్. చందన హై జంపులో సిల్వర్ మెడల్, ఎన్. జస్వంత్ లాంగ్ జంప్ లో బ్రౌన్ మెడల్, బి. తేజస్విని హై జంబులో బ్రౌన్ మెడల్, ఎం. సింధు హై జంప్ లో బ్రౌన్ మెడల్, ఎం. పూజ జావలిన్త్రోలో బ్రౌన్ మెడల్, వి చరణ్ ట్రిపుల్ జంపులో బ్రౌన్ మెడల్, పి. ఈశ్వర్ హై జంపులో బ్రౌన్ మెడల్, బి. అక్కి హై జంప్ లో బ్రౌన్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా పథకాలు సాధించిన విద్యార్థులను కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు గురువారం పాఠశాలకు వెళ్లి విద్యార్థులను ఘనంగా సన్మానించారు. కృషి పట్టుదలతో పథకాలు సాధించడం అభినందనీయమని వారన్నారు. ఈ కార్యక్రమంలో కెఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు ఏరుకొండ రాము, కూన భానుచందర్, కొలనుపాక యుగేందర్, పొగాకు మల్లేష్ యాదవ్, బొడ్డుపల్లి మల్లేష్, అందుగుల ప్రవీణ్, రవి పాఠశాల నిర్వాహకులు సురేష్, చంద్రయ్య, తిరుపతి, పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## దొంగిలించబడిన ట్రాక్టర్ స్వాధీనం



నార్కట్ పల్లి ప్రభాతవార్త , మార్చి 26: దాసరిగూడెం గ్రామంలో దొంగిలించబడిన ట్రాక్టర్ కేసును పోలీసులు ఛేదించారు. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి ట్రాక్టర్ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, 2025 ఆగస్టు 7వ తేదీ తెల్లవారుజామున దాసరిగూడెం గ్రామానికి చెందిన టీఎస్05ఎఫ్ఎన్ 8272 నెంబర్ గల ట్రాక్టర్ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారు. ఈ మేరకు బాధితుడు నకరేకంటి రమేష్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నార్కెట్పల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తును వేగవంతం చేసిన పోలీసులు, సీఐ కె. నాగరాజు పర్యవేక్షణలో ఎస్సై పి. విష్ణుమూర్తి మరియు పోలీస్ సిబ్బంది ప్రత్యేక బృందంగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా యెడ్లపాడు మండలం కరువోళ గ్రామానికి చెందిన మదన రవీంద్రనాథ్ రెడ్డి (35), ఎన్నిరెడ్డి బాపిరెడ్డి (40)లను గుర్తించి గురువారం అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ. 2.50 లక్షల విలువ గల ట్రాక్టర్ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను కోర్టులో హాజరుపరచగా, కోర్టు రిమాండ్కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును విజయవంతంగా ఛేదించిన ఎస్సై పి. విష్ణుమూర్తి, పోలీస్ సిబ్బంది సత్యనారాయణ, గిరిబాబు లను సీఐ అభినందించారు.

## యువకుడి ఆత్మహత్య

మిర్యాలగూడ, మార్చి 26 ప్రభాతవార్త



యాదగిరిపల్లి గ్రామంలో ఫ్యాన్ కి ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం జరిగింది. కుటుంబ సభ్యులు, మిర్యాలగూడ గ్రామీణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పొదిల ఆనంద్ (29) ఓ ప్రైవేట్ ఫైనాన్స్లో పని చేస్తున్నాడు. గురువారం ఉదయం నిద్ర లేవగానే అతని తల్లి టిఫిన్ చేసేందుకు రమ్మనగా, బెడ్ రూమ్ లోకి వెళ్లిన ఆనంద్ తలుపులు పెట్టుకుని చీరతో సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆత్మహత్య కి గల కారణాలు తెలియరాలేదు. మృతుని తండ్రి బలరాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేటున్నట్లు మిర్యాలగూడ గ్రామీణ ఎస్సై లక్ష్మయ్య తెలిపారు.

## ఘనంగా పూర్ణాహుతి హనుమాన్ చాలీసా పారాయణం



కట్టంగూర్, మార్చి 26, ప్రభాతవార్త: వసంత నవరాత్రులు శ్రీరామ నవమి వేడుకల్లో భాగంగా మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి దేవస్థానంలో ఉగాది పర్వదినం నుండి గురువారం వరకు ఎనిమిది రోజులుగా జరిగిన శ్రీరామ హోమం పూర్ణాహుతిని గురువారం నిర్వహించారు. అంతకుముందు ఉత్సవ మూర్తులకు షోడ శోపచారపూజ, ఎస్.ఎస్.వి.ఎన్ పాఠశాల విద్యార్థులచే హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఈ కార్య క్రమంలో ఆలయ పూజారి రామడుగు శ్రీనివాస్ శర్మ శశిరేఖ దంపతులు, కోమటి భాస్కర్ పారిజాత దంపతులు, సర్పంచ్ ముక్కాముల శ్యామలశేఖర్, పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్, వార్డు సభ్యులు కానుగు శ్రీను, ఏనుగు సైదులు, పులకరం శ్రీను, అయితగోని సైదమ్మ, ఏకుల సుజాత సైదులు, మైనం ఉమా అంబేద్కర్, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు ఉన్నారు.

# నందికొండలో వైద్య శిబిరం ఏర్పాటు

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త మార్చి 26**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనప్రగతి ప్రణాళిక యాక్షన్ 99 కార్యక్రమంలో భాగంగా గురువారం నాగార్జునసాగర్‌లోని నందికొండ మున్సిపల్ కార్యాలయంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు.స్థానిక అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ మానస స్వర్ణ సుమన్,మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి అధ్యక్షత వహించారు.ఈ శిబిరంలో ముఖ్యంగా మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు,కార్యాలయ సిబ్బందికి ప్రాధాన్యతనిస్తూ వైద్య పరీక్షలు నిర్వహించారు.శిబిరానికి వచ్చిన వారికి బీపీ,షుగర్ వంటి పరీక్షలతో పాటు ఇతర సాధారణ ఆరోగ్య సమస్యలపై తనిఖీలు చేశారు.పరీక్షల అనంతరం అనారోగ్య లక్షణాలు ఉన్న వారికి,ఉచితంగా మందులను పంపిణీ చేశారు.నిత్యం ప్రజా సేవలో నిమగ్నమయ్యే కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక



శ్రద్ధ వహించాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.అలాగే మున్సిపాలిటీ కార్యాలయ సిబ్బంది రవి కుమార్,సాయి భరద్వాజ్,వార్డు అధికారులు,బాలాజీ మరియు ఇతర సిబ్బంది ఈ వైద్య శిబిరంలో పాల్గొని సేవలను వినియోగించుకున్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ హరీష్,హెల్త్ సూపర్వైజర్ కమలమ్మ,హెల్త్ అసిస్టెంట్లు గంగా బాయి,లింగయ్య,తిరుమల చారి పాల్గొన్నారు.

# గుర్రంపోడు ఎంపీడీఓ కార్యాలయం ముందు మాజీ సర్పంచుల ధర్నా

**గుర్రంపోడు, మార్చి 26, ప్రభాతవార్త :**

గుర్రంపోడు మండంలలోని పంచాయితీ కార్యదర్శులు, ఇన్‌చార్జి ఎంపీడీఓతో కుమ్మక్కై వారు ఖర్చు చేసిన నిధులను మాత్రం డ్రా చేసుకుని తమకు రావాల్సిన పెండింగ్ బిల్లుల చెల్లింపులో కొర్రీలు పెడుతూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తూ మండలంలోని మాజీ సర్పంచులు గురువారం ఎంపీడీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎలాంటి నోట్ ఫైల్స్ లేకుండా పంచాయితీ కార్యదర్శులు వారు గతంలో చేసిన పనులకు సంబంధించి బిల్లులను పూర్తిగా డ్రా చేసుకుని తమకు రావాల్సిన ఎంబీ రికార్డు బిల్లులకు బిల్లులు చెల్లించడం లేదని వారు ఆరోపించారు. ఈ విషయమై ఇటీవల జిల్లా పంచాయితీ అధికారిని మండలంలోని మాజీ సర్పంచులు కలిసి బిల్లులు చెల్లించాలని కోరగా నూతన సర్పంచులతో సంబంధం లేకుండా మాజీ సర్పంచుల బిల్లులు చెల్లించాలని, అభ్యంతరం తెలిపి నిరాకరించిన ప్రస్తుత సర్పంచుల వివరాలు తమకు పంపితే వారి చెక్ పవర్ హోల్డ్ చేసి పాత బిల్లులు చెల్లించేలా ఆదేశాలు ఇస్తామని ఈ మేరకు ఇన్‌చార్జి ఎంపీడీఓకు సూచించినా ఇంతవరకు ఎంపీడీఓ వారికి నోటీసులు ఇవ్వకుండా, బిల్లులు చెల్లించకుండా తీవ్ర జాప్యం చేస్తున్నాడని ఆరోపించారు.పరిసర మండలాల అన్నిచోట్ల 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి పెండింగ్ బిల్లులు ఇప్పటికే చెల్లించినా ఇక్కడ మాత్రం చెల్లించకుండా జాప్యం చేస్తున్న అధికారులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండలంలో 202324, 202425, 202526 సంవత్సరాలకు సంబందించి మండలంలోని మాజీ సర్పంచులకు రావాల్సిన రూ.1.70 కోట్ల బిల్లులతో పాటు, స్పెషల్ ఆఫీసర్ల కాలంలో చేసిన పనుల బిల్లులు కూడా రావాల్సి ఉందన్నారు. దేవుడు వరమిచ్చినా



పూజారి వరమివ్వని చందంగా మాజీ సర్పంచులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఇన్‌చార్జి ఎంపీడీఓపై చర్య తీసుకోవాలని కోరారు. కార్యదర్శుల బిల్లులకు లేని ప్రస్తుత సర్పంచ్ సంతకంతో కూడిన నోట్ ఫైల్ నిబంధన మాజీ సర్పంచులకు మాత్రం నోట్ ఫైల్ కావాలనడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. పంచాయితీ కార్యదర్శులు ప్రస్తుత సర్పంచుల మెప్పుకోసం వారి బిల్లులు మాత్రం డ్రా చేసుకుని మాజీ సర్పంచ్ బిల్లుల విషయంలో కొర్రీలు పెడుతున్న విషయంలో ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ విషయమై ఇన్‌చార్జి ఎంపీడీఓ అంజనేయులును ప్రశ్నించగా నోట్ ఫైల్ లేకుండా బిల్లులు ఎవరికీ ఇవ్వలేదని, పాత బిల్లుల చెల్లింపులకు సంబందించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వ్యవహరిస్తామని తెలిపారు. నోట్ ఫైల్ లేకుండా కార్యదర్శులకు బిల్లులు చెల్లింపులు జరిగిన విషయమై జిల్లా కలెక్టర్‌కు ఆధారాలతో ఫిర్యాదు చేస్తామన్నారు. ధర్నాలో మాజీ సర్పంచులు షేక్ మస్రత్ సయ్యద్ మియా, తిరుగుడు జ్యోతి లింగారెడ్డి, ఎరుకల రేణుశ్రీ రామలింగం, బొమ్ము బాలమల్లయ్య, ఎనమల్ల కృష్ణ ప్రసాద్, మర్రి అనితా సైదులు, కామెల్ల రేవతి నర్సింహ్మా, కంచర్ల జగదీశ్వర్‌రెడ్డి, చనమల్ల రజితా ప్రతాప్‌రెడ్డి, పాల్వా యి కరుణ శ్రీనయ్యా, బద్రి యాదయ్యా, కట్టెబోయిన విజయ్, కేసాని యాదగిరి రెడ్డి, బొల్లు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. వీరికి మాజీ ఎంపీపీ సామల బొజ్జయ్య సంఘీభావం తెలిపారు

# రాష్ట్ర బడ్జెట్ ను సవరించి విద్యారంగానికి 30 నిధులు కేటాయించాలి

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 26:**

రాష్ట్ర బడ్జెట్ ను సవరించి విద్యారంగానికి 30 నిధులు కేటాయించాలనీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను హాలియా సెంటర్ లో గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ద్నగ్ధ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్ స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయాలని, బడ్జెట్ సవరించి కనీసం 30 నిధులు విద్యరంగానికి కేటాయింపు చేయాలని, రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రిని నియమించాలన్నారు. యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్. టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. రాష్ట్రంలో సుమారు 9500 పెండింగ్ స్కాలర్ షిప్స్ మరియు ఫీజులు




పెండింగ్ ఉన్నాయని, గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలు , కెజిబివిలు 70 అద్దె భవనాలలో నడుస్తున్నాయని, యూనివర్సిటీలలో టీచింగ్, నాన్ టీచింగ్ ఖాళీలు ఉన్నాయని వాటిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాపాలనలో అరెస్టులు ఉండవని చెప్పిన రేవంత్ రెడ్డి నిజమైన ప్రజాపాలన అయితే నిర్బంధ అరెస్టులు ఎందుకని సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు. ఇప్పటికి అయినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యారంగానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి కోరే రమేష్, వర్షిత్, పండు తదితరులు పాల్గొన్నారు

# వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టండి

**త్రిపురారం, మార్చి 26. ప్రభాతవార్త:.**

ప్రస్తుత వేసవిలో గ్రామాలలో ఎలాంటి మంచినీటి ఎద్దడి రాకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళికతో ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి శంకర్ నాయక్ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ పంచాయతీ కార్యదర్శులు మంచినీటి వనరులను సందర్శించి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షి ంచుకుంటూ మంచినీటి వృధాను అరికట్టే చర్యలతో పాటు వాటికి అవసరమైన మరమ్మతులు వెంటనే చేపట్టాలన్నారు. నిర్దేశిత లక్ష్యాల మేరకు 100!! ఇంటి పన్నులను వసూలు చేయాలన్నారు.విధుల పట్ల నిరక్ష ్యంగ్ల వహి స్తే ా తాజా మాజీ సర్పంచులు స్థానికంగా ఆయనను కలిసిన అనంతరం ఆయన మాట్లాడుతూ 2023 2024 ఆర్థిక సంవత్సరంలో గ్రామ పంచాయతీకి మంజూరైన 15వ ఆర్థిక సంఘం



నిధులను త్రాగునీరు, పారిశుధ్యం ప్రాతిపదికన ఎంబీ ల ప్రకారం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజనల్ పంచాయతీ అధికారి మైనేని రాఘవరావు, ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి, కార్యాలయ పర్యవేక్షకులు పేర్ల ఊర్మిళ, ఇన్చార్జి ఎంపిఓ వల్లాల శివ, సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరద్వాజ్, పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

**రికార్డుల పరిశీలన...**

స్థానిక గ్రామపంచాయతీ ల యం తో పాటు, మండలంలోని దుగ్గేపల్లి గ్రామపంచాయతీని జిల్లా పంచాయతీ అధికారి శంకర్ నాయక్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం వన నర్సరీని సందర్శించి మొక్కలను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో దుగ్గేపల్లి సర్పంచ్ మేకల వెంకట్, పంచాయతీ




# అక్రమ దత్తతలపై కఠినంగా వ్యవహరిస్తాం



**త్రిపురారం, మార్చి 26. ప్రభాతవార్త:.**

ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి అక్రమ దత్తతలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కైగూ రి నరేష్ తెలిపారు. గురువారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ మండలంలోని బడాయి గడ్డ గ్రామానికి చెందిన ధనావత్ మధు తన భార్య సౌందర్య చనిపోవడంతో చిన్నారి బాధ్యతను స్వీకరించిన ఆయన తన 9 నెలల చిన్నారిని అక్రమంగా దత్తత ఇచ్చారని స్థానిక అంగన్వాడీ టీచర్ హరిత ఫిర్యాదు మేరకు ప్రత్యేక ఆపరేషన్ ద్వారా విచారణ చేపట్టిన ఆయన అక్రమ దత్తత పై పూర్తి విచారణ చేపట్టి పసికందును అక్రమంగా దత్తత తీసుకున్న వారిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేయడంతో పాటు చిన్నారిని జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కేంద్రానికిఅప్పగించినట్లు తెలిపారు. జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు అక్రమ దత్తతలపై కఠినంగా వ్యవహరిస్తూ ఫిర్యాదు అందిన వెంటనే త్వ రిత గతిన స్పందించి పసికందును రక్షి ంచి బాధిత కుటుంబానికి ఊరట కల్పించినట్లు తెలిపారు. ఇలాంటి ఘటనపై సమాచారం ఉంటే తమకు సమాచారం ఇవ్వాలన్నారు

# బడి బయట పిల్లలను బడిలో చేర్పించాలి



**పెద్దవూర మార్చి 26 ప్రభాతవార్త**

బయట పిల్లలను బడిలో చేర్పించాలని సర్పంచ్ రమావత్ లక్ష ్మణ్ అన్నారు. ఉట్లపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ సమక్షంలో గురువారం బాలల పరిరక్షణ కమిటీ ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో 18 సంవత్సరాల లో పు పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలు, బాల్యవివాహాలు, , ఫోక్సో చట్టం, అక్రమ దత్తత శిశు విక్రయాలు గురించి అవగాహన కల్పించడం జరిగింది.. ఈ కమిటీ ప్రతి నెలా పంచాయతీ సెక్రటరీ సమక్షంలో నిర్వహించుకోని గ్రామంలో పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. 18 సంవత్సరాల నిండకుండా వివాహాలు చేయ్యవద్దని తెలిపారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ బి.బాలిరెడ్డి, యూత్ లీడర్ వి.రవీందర్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్ వైజర్ శ్రీ.వెంకాయమ్మ. , పంచాయతీ సెక్రటరి విజయ్ కుమార్, ,హెచ్ మం లింగయ్య , నల్గొండ ఐసిపియస్ అధికారి మహేష్, అంగన్వాడీ టీచర్లు , శారద, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా ధర్మభిక్షం గౌడ్ 15వ వర్ధంతి

చండూరు, మార్చి26, ప్రభాతవార్త: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, పేద ప్రజల పక్షాన అహర్నిశలు పోరాడిన నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు, గీత కార్మిక పనివారుల సంఘం వ్యవస్థాపకుడు కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం గౌడ్ 15వ వర్ధంతిని గురువారం చండూరు మున్సిపల్ లో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కామ్రేడ్ ధర్మభిక్షం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించిన మహనీయుడని అన్నారు. ఎమ్మెల్యే, ఎంపీగా పలుమార్లు ప్రజాప్రతినిధిగా పనిచేసిన ఆయన, ప్రజల సమస్యలపై అసెంబ్లీ, పార్లమెంట్లో తనదైన శైలిలో గళంవిప్పి మాట్లాడేవారని పేర్కొన్నారు.



గీత కార్మికుల సంక్షేమం కోసం "దున్నేవానికి భూమి కావాలి-గీసేవానికి చెట్టు కావాలి"అనే నినాదంతో ప్రభుత్వాలపై పోరాటాలు నిర్వహించిన ఆయన, గీత కార్మికుల పెన్షన్, తాటి ఈత వనాల అభివృద్ధి కోసం ఐదు ఎకరాల భూమి కేటాయింపు వంటి అంశాలపై అనేక ఉద్యమాలు చేపట్టారని తెలిపారు. ఈ పోరాటాల్లో గీత కార్మికులను భాగస్వామ్యంచేసి వారికి న్యాయం సాధించేందుకు కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో గీత పనిమారుల సంఘం చండూరు అధ్యక్షుడు నకిరేకంటి భిక్షమయ్య గౌడ, సంఘం గీత కార్మికుల సంఘం అధ్యక్షుడు నకిరకంటి భిక్షమయ్యగౌడ్, మండల అధ్యక్షుడు తాందారి యాదయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి మోగుదాల శేఖర్ గౌడ్, కోశాధికారి బొల్లెపల్లి రాజుగౌడ్, ఉపాధ్యక్షులు మోగుదాల పెద దశరథ గౌడ్, ఉపాధ్యక్షులు తండు వెంకన్న గౌడ్, ఉపాధ్యక్షులు నల్ల సత్యనారాయణగౌడ్, బోడ వెంకటేశంగౌడ్, బొడ్డు సతీష్ గౌడ్, గండు వెంకట్ గౌడ్, మాధగోని అంజయ్యగౌడ్, మోగుదాల చిన్న దశరథగౌడ్, యూత్ అధ్యక్షుడు మోగుదాల ప్రవీణ్‌గౌడ్, చేనగాని వెంకన్నగౌడ్, కిరణ్ గౌడ్, బెల్లంకొండ శేఖర్‌గౌడ్, బుచ్చాల ప్రవీణ్‌గౌడ్, మోగుదాల వెంకన్న గౌడ్, కర్నాటి వెంకటేశంగౌడ్ గౌడసంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం




చింతపల్లి, మార్చి26, ప్రభావార్త: గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని మల్లారెడ్డిపల్లి సర్పంచ్ నల్ల సుమిత రఘుమారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో ఆమె అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. మంచినీటి సరఫరా, వీధిదీపాలు, పారిశుధ్యపనులు, గ్రామ పంచాయతీ ఆదాయ వ్యయాలపై చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుమిత రఘుమారెడ్డి మాట్లాడుతూ గ్రామానికి 50లక్షల రూపాయలతో ఇంటర్నల్ సీసీ రోడ్లు, 30లక్షల వ్యయంతో రైతులు ధాన్యం నిల్వచేయడానికి వ్యవసాయ గోదాం రావడం జరిగిందని తెలిపారు. గ్రామంలో అనేక అభివృద్ధి పనులను తీసుకు రావడానికి తన సాయశక్తుల కృషి చేస్తానని, గ్రామానికి అధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పథంలో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దుతానన్నారు. గ్రామంలో ఎటువంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలి కోరారు. ఎండాకాలం మొదలైంది కాబట్టి నీటి సరఫరాకి ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రం లో అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కొద్ది రోజులలో పరీక్షలు ఉన్నందున విద్యార్థులకు ఎన్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎగ్జామ్స్ పాడ్స్, పెన్స్, ఎన్సిల్, కంబాక్స్ అందించారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. అందులో భాగంగా వ్యవసాయ పనిముట్లు సబ్సిడీలో 3రోటీవేటర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నల్ల రఘుమారెడ్డి , డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్, వార్డ్ మెంబర్లు, అధికారులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# బాలల పరిరక్షణ మనందరి బాధ్యత



చింతపల్లి, మార్చి26, ప్రభావార్త: బాలల పరిరక్షణ మనందరి బాధ్యతని తీదేడు గ్రామ సర్పంచ్, బాలల పరిరక్షణ కమిటీ ఛైర్మన్ ఉలుపాల స్వప్న శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో జిల్లా బాలల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో బాలల చట్టాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. బాల బాలికలను అన్ని రంగాలలో ప్రోత్సహించడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆమె అన్నారు. బాల్య వివాహాలు జరుగకుండా ప్రతి ఒక్కరు చూడాలని అన్నారు. బాలలందరు బడికి వెళ్ళేలా, బాల కార్మికులు లేకుండా, బాలలపై ఎలాంటి వేధింపులు జరుగకుండా ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని తెలిపారు. బాలల సంక్షేమ కోసం ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్, మాజీ ఉప సర్పంచ్లు ధరణిపతి రమణారావు, ఉలుపాల శేఖర్‌రెడ్డి, సోనగంటి గోవర్ధనాచారి, వార్డుసభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి, మాదగోని కృష్ణగౌడ్, గంటెల అలివేలు సోమయ్య, దాసరి కళమ్మ ముత్తయ్య, రెడ్డి పద్మ పరమేష్, సందె లక్ష్మయ్య, మర్ల యాదగిరి, ఐసిపియస్ సభ్యులు రాము, అంగన్వాడి సూపర్వైజర్ ప్రసన్నలక్ష్మి, అంగన్వాడి టీచర్లు, ఆశావర్కర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## జన గణన విధులు ఉపాధ్యాయులకు కేటాయించాలి



చింతపల్లి, మార్చి26, ప్రభావార్త: జనగన 2027 కార్యక్రమంలో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లుగా ఉపాధ్యాయులకు విధుల కేటాయింపులు పూర్తి పారదర్శకతను పాటించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ చింతపల్లి మండలశాఖ డిమాండ్ చేసింది. ఇందుకు అనుగుణంగా గురువారం చింతపల్లి తహసిల్దార్ పందల విజయలక్ష్మికి సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శులు కాశిరెడ్డి కృష్ణారెడ్డి, కోట్ల యాదగిరి మాట్లాడుతూ దేశానికి అత్యంత కీలకమైన జనగణన కార్యక్రమంలో ఉపాధ్యాయుల బాధ్యతల కేటాయింపులు పూర్తిగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం సీనియార్టీ ప్రాతిపదికన, హాబిటేషన్‌వారిగా జరగాలని స్పష్టం చేశారు. ఈ విషయమై తహసిల్దార్ పి. విజయలక్ష్మి సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా తగుచర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సిలువేరు నారాయణ, ఉపాధ్యక్షులు బుడిగపాక వెంకటేశం, ప్రధాన కార్యదర్శి మునుగు ఆనంద్‌బాబు పాల్గొన్నారు.

## వ్యాపార లైసెన్సులు తీసుకోవాలి...

### మున్సిపల్ కమిషనర్ ఎల్.మల్లేశం



చండూరు, మార్చి26, ప్రభాతవార్త: చండూరు మున్సిపాలిటీలో వివిధ రకాల వ్యాపారాలు నిర్వహించేవారు విధిగా వ్యాపార లైసెన్సులు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ వ్యాపార లైసెన్స్ తీసుకోని షాపులపై తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తనిఖీలో భాగంగా వ్యాపార లైసెన్స్ తీసుకోని ఒక షాపును మూసి వేయడంజరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారి బి.సాయిరాం, బిల్ కలెక్టర్స్ పి.మంజుల, బి.గణేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఏప్రిల్ 1న తై బజార్ వేలం పాట



చండూరు, మార్చి26, ప్రభాతవార్త: చండూరు మున్సిపాలిటీలో ప్రతి శుక్రవారం నిర్వహించే వారాంతపు కూరగాయల సంతకు ఏప్రిల్ 1న వేలంపాట నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆసక్తి కలిగినవారు మార్చి 27నుండి 31వ తేదివరకు రెండు వేల రూపాయలు దరఖాస్తు రుసుము చెల్లించి, కార్యాలయంలో దరఖాస్తులు పొందవచ్చన్నారు. వేలంలో పాల్గొనదలిచినవారు 25వేల రూపాయలు డిపాజిట్ చెల్లించాలన్నారు. అదేవిధంగా ఐదు లక్షల రూపాయల పైబడిన స్థిర ఆస్తి ధ్రువీకరణ పత్రం దరఖాస్తుకు జతచేయాలన్నారు. దరఖాస్తులు 31వ తేదీ మధ్యాహ్నం 3గంటలవరకే స్వీకరిస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకోసం మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

## మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్‌లకు సన్మానం



చండూరు, మార్చి26, ప్రభాతవార్త: చండూరు మున్సిపాలిటీలో గల అంగన్వాడి కేంద్రాల టీచర్ల ఆధ్వర్యంలో గురువారం చండూర్ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథలతోపాటు మున్సిపల్ కౌన్సిలర్లు తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, కోడి సుష్మ వెంకన్నలకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలను ప్రజలు వినియోగించుకోవాలని, అంగన్వాడి కేంద్రాల ద్వారా ఇచ్చే పోషక విలువలతో కూడిన ఆహారాన్ని మహిళలు, చిన్నారులు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కేదారి, జగదీశ్వరి, సునీత, అనంతుల సునీత, మునిషా , ఆయాలు సంధ్య సరస్వతి, కృష్ణవేణి, తదితరులు, పాల్గొన్నారు.

## గీతా విద్యాలయంలో ఇంగ్లీష్ ఫెయిర్



చండూరు, మార్చి26, ప్రభాతవార్త: చండూరు మున్సిపాలిటీలోగల గీతా విద్యాలయంలోఇంగ్లీష్ ఫెయిర్ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చండూరు మండల విద్యాధికారి ఉట్కూరి సుధాకర్ రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ఫెయిర్‌లో విద్యార్థులు వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ముఖ్యంగా స్పీచ్, డిబేట్, ఎస్సే రైటింగ్, డ్రామా, రోల్ ప్లే వంటి పోటీలను నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమంద్వారా విద్యార్థులలో ఆంగ్లభాషపై ఆసక్తి పెంపొందించడంతోపాటు, వారి కమ్యూనికేషన్ నైపుణ్యాలు మెరుగుపడతాయని పాఠశాల ప్రిన్సిపల్ పోలోజు నరసింహాచారి అన్నారు. విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించాలని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేసి కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు. ఈ కార్యక్రమంలో సోను అకాడమీ చైర్మెన్ చందా జరీనా, విద్యార్థిని, విద్యార్థుల వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొని ఇంగ్లీష్ ఫేర్‌ను విజయవంతం చేశారు.

# పంచాయతీల్లో ఊసేలేని కోఆప్షన్ పదవులు

**చిట్యాల రూరల్, మార్చి 26, ప్రభాతవార్త :**

గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిసి ఆయా గ్రామాల్లో నూతన పాలకవర్గాలు కొలువుదీరి నెలలు గడుస్తున్నా, కోఆప్షన్ సభ్యుల నియామక ప్రక్రియ మాత్రం ఇంకా ప్రారంభం కాకపోవడం గ్రామస్థాయిలో చర్చనీయాంశంగా మారింది. పాలకవర్గం ఏర్పడిన రెండు నెలల్లోనే ఈ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ, సంబంధిత అధికారుల నుంచి ఎలాంటి స్పష్టత లేకపోవడం వల్ల ఆలస్యం కొనసాగుతోంది. పంచాయతీరాజ్ చట్టం-2018 ప్రకారం ప్రతి గ్రామ పంచాయతీలో ముగ్గురు కోఆప్షన్ సభ్యులను నియమించాల్సి ఉంటుంది. వీరికి వార్డు సభ్యులతో సమాన హోదా ఉంటుంది. కానీ, ఓటు హక్కు మాత్రం ఉండదు. గ్రామాభివృద్ధి



కార్యక్రమాల్లో సూచనలు, సలహాలు ఇవ్వడంలో కీలక పాత్ర పోషించే ఈ పదవులకు గ్రామాల్లో మంచి ప్రాధాన్యం ఉంది. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం గ్రామపంచాయతీలో ముగ్గురిని కో ఆప్షన్ సభ్యులుగా నియమిస్తారు. ఎంపికలో గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు, పంచాయతీకి భూమి దానం చేసిన వారు లేదా ఎన్ఆర్ఐలు, విశ్రాంత ఉద్యోగులను ఎంపిక చేయాల్సి ఉంటుంది. అయితే ఈ నియామకాలపై ఇప్పటివరకు ఎలాంటి ఉత్తర్వులు జారీ కాలేదని అధికారులు చెబుతున్నారు. దీంతో ఈ పదవులపై ఆశలు పెట్టుకున్నవారికి నిరీక్షణ తప్పడంలేదు. నల్లగొండ జిల్లాలో 31 మండలాలకు చెందిన 565 గ్రామ పంచాయతీల్లో మొత్తం 1,695 కోఆప్షన్ సభ్యులను నియమించాల్సి ఉంది. కానీ ప్రక్రియ ప్రారంభం కాకపోవడంతో అభ్యర్థుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రభుత్వం త్వరితగతిన నిర్ణయం తీసుకుని నియామక ప్రక్రియ పూర్తి చేయాలని ఆశావహులు కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత శాఖల మంత్రులు, అధికారులు స్పందించి కోఆప్షన్ సభ్యుల నియామకంపై స్పష్టత ఇవ్వాలని గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## వట్టిమర్తి గ్రామానికి చెందిన విద్యార్థులు ప్రతిభ



**చిట్యాల రూరల్, మార్చి 26, ప్రభాతవార్త :**

గురుకుల పాఠశాలల్లో ఐదో తరగతి ప్రవేశానికి నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఫలితాలు మంగళవారం విడుదల కాగా, వట్టిమర్తి గ్రామానికి చెందిన విద్యార్థులు ప్రతిభ చాటారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న 18 మంది విద్యార్థులు పరీక్ష రాయగా వారిలో 15 మంది ప్రతిభ కనబర్చి ప్రవేశానికి అర్హత సాధించి సత్తా చాటారు. గ్రామ స్థాయిలో ఈ ఫలితాలు సాధించడం పాఠశాల అభివృద్ధికి నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద్ మోహన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మేడి శ్రీలత శ్రీను ప్రతిభ కనబర్చిన విద్యార్థులను, ప్రధానోపాధ్యాయురాలు జానకి, ఉపాధ్యాయుడు మేడబోయిన పవన్ కుమార్‌లను గురువారం శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన బోధన, క్రమశిక్షణతో శిక్షణ ఇవ్వడం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాగే కృషి చేస్తూ మరిన్ని విజయాలు సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. గ్రామం విద్యా రంగంలో ముందంజలో నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దామనూరి పృథ్వి, లక్ష్మమ్మ, సొల్లేటి రవి, కృష్ణయ్య, సుక్క రాజ్ కుమార్, మేడబోయిన వెంకన్న, బెల్లపు రమేష్, పాల్గొన్నారు.

## విశ్వవిద్యాలయంలో నీటి సంక్షోభం

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త, మార్చి 26**

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో తీవ్రమైన నీటి సంక్షోభం నెలకొంది. గత నెల రోజులుగా హాస్టళ్లలో నీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజువారీ అవసరాలు కూడా నెరవేర్చుకోలేని పరిస్థితి నెలకొనడంతో విద్యార్థుల్లో అసంతృప్తి పెరుగుతోంది. హాస్టళ్లలో నీరు లేకపోవడంతో విద్యార్థులు స్నానాలు చేయడం, ఇతర అవసరాలు తీర్చుకోవడం కష్టంగా మారింది. పలుమార్లు విశ్వవిద్యాలయ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. సమస్య పరిష్కారం కోసం గురువారం తెల్లవారుజామున విద్యార్థులు హాస్టల్ వద్ద ఆందోళనకు దిగారు. స్పందించిన అధికారులు ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేయించినప్పటికీ, అది తాత్కాలిక ఉపశమనం మాత్రమేనని విద్యార్థులు పేర్కొన్నారు. హాస్టల్ గదులకు నీరు చేరకపోవడంతో బయటే స్నానాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇదిలా ఉండగా, విశ్వవిద్యాలయ పరిధిలో జరుగుతున్న కొత్త భవన నిర్మాణాలకు నీటిని మళ్లించడం వల్లే ఈ సమస్య తలెత్తిందని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. విద్యార్థుల అవసరాలను పక్కనపెట్టి నిర్మాణ పనులకు ప్రాధాన్యత ఇవ్వడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల రోజులుగా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో విద్యార్థుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. వెంటనే శాశ్వత పరిష్కారం చూపాలని, లేకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని విద్యార్థులు హెచ్చరించారు.

## సాంబశివుడి ఆశయ సాధనకు కృషి చేయాలి

**చిట్యాల రూరల్, మార్చి 26, ప్రభాతవార్త :**



బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా నిరుపేదల పక్షాన కొనపురి సాంబశివుడు పోరాటం చేశారని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, చిట్యాల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కాటం వెంకటేశం పిలుపునిచ్చారు. గురువారం మావోయిస్టు మాజీ అగ్రనేత, తెలంగాణ ఉద్యమ నాయకుడు దివంగత కొనపురి అయిలయ్య అలియాస్ సాంబశివుడి వర్ధంతిని పురస్కరించుకుని వలిగొండ మండలంలోని గోకారం స్టేజి వద్ద సాంబశివుడి స్మారక స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల హక్కుల సాధన కోసం సాంబశివుడు చేసిన పోరాటం మరువలేనిదన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. సాంబశివుడి ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని, సమాజంలో సమానత్వం కోసం కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఏర్పుల నరసింహ, కురు యాదయ్య, సాగర్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల ప్రతిష్ఠను పెంచిన విజయాలు



**నార్కట్ పల్లి, ప్రభాతవార్త , మార్చి 26**

గురుకుల పాఠశాలల్లో ప్రవేశానికి నిర్వహించిన పరీక్షల్లో మండలంలోని తొండల్ వాయి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబర్చారు. ఇటీవల విడుదలైన పరీక్షా ఫలితాలలో గ్రామానికి చెందిన పలువురు విద్యార్థులు సీట్లు సాధించడం స్థానికంగా ఆనందాన్ని నింపింది. ప్రభుత్వ పాఠశాలలలోనూ నాణ్యమైన విద్య అందితే ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయని ఈ విజయాలు స్పష్టంగా తెలియజేశాయి. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందిస్తూ, వారి కృషిని ప్రశంసించింది. వారికి జ్ఞాపికలను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, ఈ విజయాన్ని ఒక ప్రారంభంగా తీసుకుని మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. భవిష్యత్తులో మంచి విద్యతో సమాజానికి ఆదర్శంగా నిలవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థుల విజయంలో ఉపాధ్యాయుల కృషి కీలకమని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ప్రధానోపాధ్యాయులు శరత్ నాయకత్వంలో బోధనలో నాణ్యత, క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇవ్వడం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. ఈ విజయంపై గ్రామానికి చెందిన చింత విక్రమ్ ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇలాంటి ఫలితాలు మరింతగా రావాలని ఆకాంక్షించారు. తొండలవాయి గ్రామం విద్యారంగంలో మరింత ముందంజలో నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.




## ధర్మబిక్షంకు ఘన నివాళి

**చిట్యాల, మార్చి 26, ప్రభాతవార్త**



గీతా పనివారల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మబిక్షం వర్ధంతి ని గురువారం సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ధర్మబిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ధర్మబిక్షం ఆశయాలను కొనసాగిస్తూ కార్మికుల హక్కుల కోసం కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఆయన సమాజ సేవా దృక్పథం, కార్మికుల సంక్షేమానికి చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఎండీ అక్బర్, సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, పట్టణ కార్యదర్శి ఎస్ కే షరీఫ్, నాయకులు బోల్గూరి లింగయ్య, గుండాల సత్తయ్య, కునూరు మారయ్య, అంజయ్య, నర్సింహ్మా, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ధర్మభిక్షం గౌడ్ వర్ధంతి



**చిట్యాల, మార్చి 26, ప్రభాతవార్త**

:తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యుడు, గీత పనివారల సంఘం వ్యవస్థాపకుడు బొమ్మగాని ధర్మభిక్షం గౌడ్ 15వ వర్ధంతిని గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మారగోని రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కల్లుగీత కార్మికుల కుటుంబాల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు ధర్మభిక్షం అని గుర్తు చేశారు. కల్లు సొసైటీలు ఏర్పాట్లు గీత కార్మికులకు టీఎఫ్‌టీ లైసెన్సులు, వృద్ధులకు పెన్షన్, మన పెంపకానికి భూముల కోసం పోరాడిన మహనీయుడు గీత వృత్తిదారుల కోసం తెలంగాణ గీత పని వారాల సంఘం స్థాపించిన నాయకుడు అని కొనియాడారు. తుది శ్వాస ఉన్నంత వరకు గీత కార్మిక కుటుంబాల సంక్షేమం కోసమే పోరాడిన మహానాయకుడు ధర్మపురిషం వారి ఆశయ సాధనకోసం కల్లుగీత కార్మికులు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి రేకులగడ్డ నరసింహ, పుల్లెంల కోటయ్య, దేశాగోని బాలరాజు, ఉపాధ్యక్షులు పంతంగి వెంకన్న గౌడ్, కాసుల సత్యనారాయణ గౌడ్, మేకల సురేష్ గౌడ్, కార్యవర్గ సభ్యులు కొంపెల్లి శ్రీనివాస్ గౌడ్, పంతంగి కరుణాకర్ గౌడ్, కాసుల శంకరయ్య గౌడ్, బొడ్డు శంకర్ గౌడ్, కల్లెం నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన నాయకులు

**చిట్యాల రూరల్, మార్చి 26, ప్రభాతవార్త :**



గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన టీపీసీసీ ప్రచార కమిటీ మాజీ సభ్యుడు బత్తుల మల్లేశం గౌడ్, రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యుడు శేఖర్ గౌడ్ గురువారం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిశారు. ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు గతంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరారు. రాష్ట్ర సాధన కోసం కష్టపడిన కార్యకర్తలకు సరైన గుర్తింపు, గౌరవం కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేస్తున్న నాయకులకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి కొనసాగిస్తామని తెలిపారు.

## ఒక్క ఎకరానికే రైతు భరోసా

**దేవరకొండ, మార్చి 26,ప్రభాత వార్త :**

కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై దేవరకొండ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొడ్డు గోపాల్ గౌడ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఎన్ని ఎకరాలు ఉన్నా కేవలం ఒక ఎకరానికే రైతు భరోసా సాయం అందిస్తామని ప్రభుత్వం నిర్ణయించడం రైతులను దగా చేయడమేనని ఆయన మండిపడ్డారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ప్రతి పట్టాదారు పాస్ బుక్ ఉన్న రైతుకు, సాగు చేస్తున్న భూమి మొత్తానికి ఖరైతు బంధుఖ సాయాన్ని నేరుగా ఖాతాల్లో జమ చేశారని గుర్తు చేశారు. ఆనాడు రైతులకు పెట్టుబడి సాయం అందించి వెన్నుదన్నుగా నిలిచిన విషయాన్ని ప్రజలు మర్చిపోలేదని అన్నారు. రైతు భరోసా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల హక్కులను కాలరాస్తోందని విమర్శించారు.ఐదు, పది ఎకరాలు ఉన్న రైతులు కూడా కేవలం ఒక ఎకరానికే సాయం పొందడం వల్ల వ్యవసాయం భారంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం అర్హులైన ప్రతి రైతుకు, వారికున్న పూర్తి భూమికి సాగు సాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.రైతుల పొట్ట కొట్టే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని బొడ్డు గోపాల్ గౌడ్ హెచ్చరించారు

## చదువుతోనే కుటుంబాలు బాగుపడతా ప్రతి ఒక్కరూ పిల్లలను చదివించాలి

నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త మార్చి 26



నల్గొండ నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే నంబర్ వన్ గా తీర్చిదిద్దుతానని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా, కనగల్ మండల కేంద్రంలో 6 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అంతేకాక కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ చదువు ద్వారానే కుటుంబాలు బాగుపడతాయని ,అభివృద్ధి సాధ్యమని, అందువల్ల ప్రతి ఒక్కరు తప్పకుండా పిల్లలను చదివించాలని కోరారు. తమ ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో అన్ని ఆధునిక సౌకర్యాలతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నదని చెప్పారు. కనగల్ లో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల చుట్టుపక్కల గ్రామాల విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని, రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థుల మాదిరిగానే ఇంటర్ విద్యార్థులకు కూడా వచ్చే విద్యా సంవత్సరం నుండి ఉదయం అల్పాహారంతో పాటు, మధ్యాహ్న భోజనం అందించనుందని, అందువల్ల తప్పనిసరిగా పిల్లలను కళాశాలకు పంపించాలని ఆయన కోరారు. నల్గొండ జిల్లా కేంద్రంలో 150 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాలను నిర్మించామని, అలాగే నర్సింగ్ కళాశాల నిర్మాణం డిసెంబర్ లోపు పూర్తి చేస్తామని, చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో భాగంగా 20 కోట్ల రూపాయలతో న్యాక్ బిల్డింగ్ నిర్మించి మొదటి అంతస్తు పూర్తి చేశామని, అక్కడ మహిళలకు కూడా శిక్షణ ఇస్తున్నామని, సెట్విన్ ద్వారా 2500 మంది మహిళలకు వివిధ రకాల శిక్షణ కార్యక్రమాలు ఇస్తున్నామని, అంతేకాక 80 కోట్ల రూపాయల వ్యయంతో ఏటీసీ కేంద్రాన్ని నిర్మించడం జరిగిందని, వీటన్నిటి ద్వారా చదువుకున్న యువత స్వయం ఉపాధి పొందవచ్చని మంత్రి తెలిపారు.తమ సొంత నిధులతో ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా నల్గొండలో జూనియర్ కళాశాల కట్టించడం జరిగిందని, అంతేకాక బొట్టు గూడా ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ తరహాలో నిర్మించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. కనగల్ మండల అభివృద్ధికి తన వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని, . నల్గొండ ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రు నాయక్కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు మాట్లాడారు. స్థానిక సర్పంచ్ ,ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు

## నియోజకవర్గ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు

**దేవరకొండ, మార్చి 26,ప్రభాత వార్త**

: దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలంతా శ్రీరామ నవమిని భక్తి,శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు.నవమి రోజున ప్రతి ఏటా వైభవోపేతంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించుకుంటారని అన్నారు. లోక కళ్యాణం కోసం ఎన్నోత్యాగాలను కోర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరమైనదని,రాబోయే తరాలకు ఆదర్శనీయమైనదని ఆయన తెలిపారు.సీతారాముల ఆశీస్సులు ప్రజలకు ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవనం సాగించేలా దీవించాలని సీతారామచంద్రమూర్తులను ప్రార్థించనున్నట్టు ఆయన తెలిపారు. నియోజకవర్గ ప్రజలంతా సుఖ,సంతోషాలతో శ్రీరామనవమి జరుపుకోవాలని కోరారు

## శ్రీరామనవమి సందర్భంగా " శిరసనగండ్ల" కు ప్రత్యేక బస్సులు.

**దేవరకొండ, మార్చి 26,ప్రభాత వార్త**

: శిరసనగండ్ల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానానికి బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవరకొండ ఆర్టీసీ డిపో నుంచి నాగర్ కర్నూలు జిల్లా చారగొండ మండలం సిరసనగండ్ల దేవస్థానానికి కళ్యాణోత్సవం, రథోత్సవం జరిగే రోజులలో ప్రత్యేక బస్సులు నడవనున్నట్లు డిపో మేనేజర్ విజయకుమారి తెలిపారు. శుక్రవారం ఖశ్రీరామనవమిఖ స్వామివారి కళ్యాణోత్సవం తేది 27032026 అదేవిధంగా సోమవారం తేది 30032026 సాయంత్రం నుండి మొదలయ్యే పెద్ద రథము బ్రహ్మోత్సవం సందర్భంగా దేవరకొండ, డిండి బస్ స్టేషన్ల నుంచి ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులు నడవనున్నట్లు తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులలో కూడా మహిళలకు మహాలక్ష్మి పథకం వర్తిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## డిగ్రీ, పీజీ, బిఈడి, ఫార్మసీ కాలేజీల బంద్

**నల్గొండ టౌన్ మార్చి 26,: ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 10వేల కోట్ల స్కాలర్ షిప్పులు, ఫీజు రియంబర్స్ మెంటు నిధులను వెంటనే విడుదల చేయకపోతే ముఖ్యమంత్రిని రోడ్లపై తిరగనివ్వమని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) జిల్లా అధ్యక్షులు పోలె పవన్ అన్నారు. విద్యార్థులకు రావాల్సిన ఉపకార వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పి.డి.ఎస్.యూ. తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ, ప్రొఫెషనల్ కాలేజీల బంద్ కు పిలుపునిచ్చారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో బంద్ ను నిర్వహించి నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఎదుట నిరసన తెలిపారు. పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి పోలె పవన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చి 25 నెలలు గడిచిపోయిందని, అధికారంలోకి వస్తే విద్యారంగానికి 15!! నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారని, పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేస్తామని ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం రెగ్యులర్ గా నిధులను విడుదల చేస్తామని నమ్మ బలికిందని, మ కానీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఆయన దగ్గర నుండి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయడానికి మనసు రావడం లేదని అన్నారు. దాదాపు 10వేల కోట్ల పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం బాకీ పడిందని తెలిపారు. ఈ నిధుల విడుదలకు విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, విద్యాసంస్థల యాజమాన్యాలు దశలవారీగా ఉద్యమాలు నిర్వహిస్తున్నారని, ఫీజు




రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ కోసం పిడిఎస్యు అనేక ఉద్యమాలు నిర్వహించిందని, జిల్లాల్లో కలెక్టరేట్లను, మంత్రుల ఇండ్లను, హైదరాబాదులో మినిస్టర్ క్వార్టర్సు ముట్టడించిందని, పలు దపాలు ఛలో అసెంబ్లీ నిర్వహించి కేసులను సైతం ఎదుర్కొన్నదని, 2026 జూలై మొదటి వారంలో 72 గంటల పాటు బంధు నిర్వహించిందని, ముఖ్యమంత్రి ఇంటిని ముట్టడించి నిర్బంధాన్ని ఎదుర్కొన్నదని, ఎన్ని పోరాటాలు చేసినా ప్రభుత్వానికి చలనం రావడం లేదని ఏద్దేవా చేశారు, ప్రభుత్వం ఇలాగే మొండిగా వ్యవహరిస్తూ విద్యార్థులను నిరక్ష ్యం చేస్తే రేవంత్ రెడ్డి గారిని ఎక్కడికక్కడ రోడ్ల మీదకి రాకుండా అడ్డుకుంటామని పిడిఎస్యూగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే బడ్జెట్లో విద్యారంగానికి, స్కాలర్షిప్లకు అధిక నిధులు కేటాయించాలని, బెస్ట్ అవైలబుల్ స్కూల్కు ఇవ్వాల్సిన 218 కోట్ల పెండింగ్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యూ నాయకులు గుండబోయిన హరీష్, కె. రాము, బి. నగేష్, యం.క్రాంతి, రాకేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోండి..

**పెద్ద అడిశర్లపల్లి, 26 మార్చి ప్రభాతవార్త:**

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి!!న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గుడిపల్లి మండలంలోని ప్రజలకు సమగ్ర వైద్య సేవలు అందించేందుకు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖరరెడ్డి , డాక్టర్ ప్రియాంక చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా 215 మందికి ఉచిత సేవలు, 47 మందికి రక్త పరీక్షలు నిపుణులతో చేశారు,అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులకు సూచించారు. శిబిరానికి వచ్చిన ప్రజలకు వివిధ వైద్య విభాగాలకు చెందిన నిపుణులచే ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష ్యంతో ప్రభుత్వం ఉచిత వైద్య శిబిరాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు సమగ్ర వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన ఈ శిబిరాలను ప్రజలు పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు గ్రామాల్లో ప్రజలకు ఈ వైద్య శిబిరాలపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించి ఎక్కువ మంది ప్రజలు శిబిరాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా రక్తపరీక్షలు, కీళ్ల సమస్యలకు సంబంధించిన పరీక్షలు, గుండె సంబంధిత పరీక్షలు వంటి ఆరోగ్య పరీక్షలను ప్రజలు చేయించుకొని తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవాలని సూచించారు.వైద్య శిబిరాలలో జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, పీడియాట్రిక్, గైనకాలజీ, డెంటల్, ఆప్తమాలజీ వంటి ఆరు విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. శిబిరాలకు వచ్చే రోగులకు అవసరమైన మందులను ఉచితంగా అందజేయడంతో పాటు అవసరమైతే మెరుగైన చికిత్స కోసం పై స్థాయి ఆసుపత్రులకు రిఫర్ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ ఉచిత వైద్య శిబిరాలపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించి ఎక్కువ మంది ప్రజలు ఈ సేవలను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ నవీన్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ అర్వ పల్లి సరిత నరసింహ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతం సైదులు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎర్ర యాదగిరి,ఉప సర్పంచ్ అర్వపల్లి శీను, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు

## నల్గొండ జిల్లా మహిళా ఐఎన్టీయూసీ సంయుక్త కార్యదర్శిగా బరిగెల అనూష ముదిరాజ్ నియామకం

**నల్గొండ టౌన్ మార్చి 26, ప్రభాతవార్త**

నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం షాపల్లి గ్రామానికి చెందిన బరిగెల అనూష ముదిరాజ్ను జిల్లా మహిళా ఐఎన్టీయూసీ సంయుక్త కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా మహిళా ఐఎన్టీయూసీ జిల్లా ఇన్చార్జ్, జిల్లా ఉపాధ్యక్షురాలు గోలి శ్రావణి రెడ్డి, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు అమ్ముంటి సోమయ్య చేతుల మీదుగా ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా అనూష ముదిరాజ్ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన ఐఎన్టీయూసీ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జి. సంజీవరెడ్డి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగయ్య గౌడ్, జిల్లా అధ్యక్షుడు అమ్ముంటి సోమయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ఐఎన్టీయూసీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు.



# మోత్కూరు మండలాన్ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలి



**మోత్కూరు, మార్చి 26 ప్రభాతవార్త:**
మోత్కూరు మండలాన్ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మోత్కూరుకు వచ్చిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతంగా మోత్కూరు ఉన్నదని అన్నారు. నియోజకవర్గం లేకపోవడం వల్ల విద్య, వైద్య, రవాణా వంటి ప్రాథమిక సౌకర్యాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మకూరు (ఎం), గుండాల, అడ్డగూడూరు, మోటకొండూర్ మండలాలను కలిపి మోత్కూరును నియోజకవర్గంగా ఏర్పాటు చేస్తే ఆయా ప్రాంతాల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుతాయని తెలిపారు. ఈ ఐదు మండలాల్లో సుమారు 90 గ్రామపంచాయతీలు, 68 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లారు. గతంలో రామన్నపేట, ప్రస్తుతం తుంగతుర్తి నియోజకవర్గంలో భాగంగా ఉన్న మోత్కూరు, పెద్ద మండలంగా ఉన్నప్పటికీ అభివృద్ధిలో వెనుకబడిందని పేర్కొన్నారు. మోత్కూరు నియోజకవర్గ ఏర్పాటుపై శాసనమండలిలో ప్రస్తావించాలని ఎమ్మెల్సీ సత్యంను కోరగా, ఆయన సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ఎస్ జిల్లా నాయకుడు కలిమెల నర్సయ్య, స్థానిక నాయకులు ఎడ్ల నరేష్, అన్నెపు భాస్కర్, ఎడ్ల పక్కీరు తదితరులు పాల్గొన్నారు

## జనగణనలో తప్పులు అసలు దొర్లొద్దు



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**
:జనాభా లెక్కింపు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఖచ్చితత్వంతో పని చేయాలని జిల్లా కలెక్టర్, ప్రధాన జనాభా గణన అధికారి అనురాగ్ జయంతి స్పష్టం చేశారు. జనగణన-2027 ఫేజ్-1 గృహాల జాబితా, గృహ గణన నిర్వహణలో భాగంగా గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నూతనంగా ఎంపికైన టెక్నికల్ అసిస్టెంట్లు, జనాభా లెక్కల ఛార్జ్ క్లర్క్‌లకు నిర్వహించిన చివరి రోజు శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన దేశ అభివృద్ధి ప్రణాళికలకు పునాది అని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల రూపకల్పన, నిధుల కేటాయింపు, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలు జనగణన డేటాపై ఆధారపడి ఉంటాయని వివరించారు. అందువల్ల ప్రతి ఇంటి వివరాలను పూర్తి స్థాయిలో, నిజాయితీగా నమోదు చేయడం అత్యంత కీలకమని తెలిపారు. టెక్నికల్ అసిస్టెంట్లు డిజిటల్ పరికరాల వినియోగంలో నైపుణ్యం సాధించి, సేకరించిన డేటాను వెంటనే సిస్టమ్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఫీల్డ్‌లో ఎదురయ్యే సమస్యలను వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవాలని చెప్పారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రతి కుటుంబాన్ని కవర్ చేస్తూ ఎవరూ మిగలకుండా గృహాల జాబితా రూపొందించాలని ఆదేశించారు. జనగణన సమయంలో ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి వ్యక్తిగత సమాచార గోప్యతను కాపాడాలని, ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రాక్టికల్‌గా అమలు చేసి పనితీరులో ప్రతిబింబింపజేయాలని చెప్పారు. అనంతరం టెక్నికల్ అసిస్టెంట్లు కంప్యూటర్లలో నిర్వహిస్తున్న పనితీరును కలెక్టర్ స్వయంగా పరిశీలించి, డేటా ఎంట్రీ విధానం, యాప్ వినియోగంపై సూచనలు అందించారు. శిక్షణ అనంతరం ఫీల్డ్ స్థాయిలో సమర్థవంతంగా పనిచేసి జిల్లాను రాష్ట్రంలో ఆదర్శంగా నిలపాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా గణాంక అధికారి వెంకటరమణతో పాటు ఇతర విభాగాల అధికారులు, శిక్షణార్థులు పాల్గొన్నారు

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి




**గుండాల, మార్చి 26 ప్రభాతవార్త:**
మండల ప్రజలకు ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి. జహాంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం గుండాల హేమవతి ఫంక్షన్ హాలులో అనంతుల అంజయ్య అధ్యక్షతన నిర్వహించిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండల అభివృద్ధికి సంబంధించి కీలక హామీలు ఇప్పటికీ అమలు కాకపోవడం దురదృష్టకరమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల వైద్య సేవలు అందిస్తామని పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఇచ్చిన హామీ, గుండాల-నూనెగూడెం గ్రామాల మధ్య వాగుపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపడతామని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇచ్చిన హామీ, సాగునీటి కాలువలను పూర్తి చేస్తామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలులోకి రాకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. గుండాల బస్టాండ్, సబ్ మార్కెట్ యార్డు ప్రారంభం కూడా ఆలస్యం కావడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 27 నెలలు గడిచినా గుండాల మండలంలో సాగునీటి, విద్య, వైద్య, రోడ్లు, రవాణా రంగాల్లో అభివృద్ధి కనిపించడంలేదని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలుకు తగిన నిధులు కేటాయించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. వెంటనే హామీల అమలు జరగకపోతే ఏప్రిల్ నెలలో సిపిఎం ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా పోరుబాట చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మద్దెపురం రాజు, ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, పోతరబోయిన సత్యనారాయణ, యండి ఖలీల్, బత్తిని బిక్షం, కొలిచెలిమ అబ్బయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు

## మండల కార్యదర్శిగా మద్దెపురం రాజు ఏకగ్రీవ ఎన్నిక

**గుండాల, మార్చి 26 ప్రభాతవార్త:**
సిపిఎం పార్టీ గుండాల మండల కార్యదర్శిగా మద్దెపురం రాజు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు .గురువారం గుండాల హేమవతి ఫంక్షన్ హాలులో అనంతుల అంజయ్య అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో ఈ ఎన్నిక నిర్వహించారు. సమావేశానికి హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి యండి జహాంగీర్ మాట్లాడుతూ, గుండాల మండలంలో పార్టీ కార్యకలాపాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు. కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం కూడా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. మండల కమిటీ సభ్యులు పోతరబోయిన సత్యనారాయణ, యండి ఖలీల్, బత్తిని బిక్షం, కొలిచెలిమ అబ్బయ్య, ఎం. బాలయ్య తదితరులు సమావేశంలో పాల్గొని, నూతన కార్యదర్శికి అభినందనలు తెలిపారు. నూతన మండల కార్యదర్శి మద్దెపురం రాజు మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తూ గుండాల మండలంలో సిపిఎంను మరింత బలోపేతం చేస్తానని తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రజా సమస్యలపై పోరాటాలు చేపట్టి పార్టీకి ప్రజల్లో ఆదరణ పెంచే దిశగా కృషి చేస్తానని స్పష్టం చేశారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా, మండల నాయకులు , కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.






## మహిళల భద్రతకు సఖి కేంద్రం కీలకం

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**



జిల్లాలో మహిళల భద్రత, సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన సఖి కేంద్రం కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. గురువారం గృహ నిర్మాణ మండలి పరిధిలో ఉన్న సఖి కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి అక్కడి సేవలను పరిశీలించారు. సఖి కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది సంఖ్య, వారి విధులు, బాధిత మహిళలకు అందిస్తున్న సహాయంపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేంద్రానికి వచ్చే కేసుల స్వభావం, వాటిపై తీసుకుంటున్న చర్యలు, మార్గదర్శక చర్చల విధానంపై విచారణ జరిపారు. బాధిత మహిళలకు తక్షణ సహాయం అందేలా సిబ్బంది మరింత బాధ్యతతో పనిచేయాలని సూచించారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడంలో సఖి కేంద్రం ప్రధాన పాత్ర వహించాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించే విధంగా సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం మాస్కుంటలో నిర్మాణంలో ఉన్న సఖి భవనాన్ని సందర్శించిన కలెక్టర్, పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే సింగన్నగూడెంలో నిర్మాణంలో ఉన్న బాలసదనం భవనాన్ని పరిశీలించి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత విభాగ అధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, గ్రామీణ అభివృద్ధి శాఖ ఇంజనీర్లు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పెన్షన్ పెంపు, ఫ్రీ బస్ సౌకర్యం కోసం అసెంబ్లీ ముట్టడి

**గుండాల మార్చి 26 ప్రభాతవార్త:**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దివ్యాంగులు భారీగా రోడ్డెక్కారు. రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లకు చేరువవుతున్నప్పటికీ దివ్యాంగులకు రూ.4వేలు పింఛన్‌ను రూ.6000కి పెంచడం, వృద్ధులు , ఒంటరి మహిళలకు రూ.2000 నుంచి రూ.4 వేలకు పెంపు వంటి హామీలు అమలు కాలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. దివ్యాంగులు, వికలాంగుల హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన చలో బస్ భవన్ అసెంబ్లీ ముట్టడికార్యక్రమం సందర్భంగా పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. వివిధ మండలాల నుంచి వచ్చిన దివ్యాంగులు నినాదాలు చేస్తూ తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు విస్తరించే అవకాశముందని తెలిపారు. ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లాతో పాటు సమీప ప్రాంతాల నుంచి వచ్చిన దివ్యాంగులు పెద్ద ఎత్తున హాజరై ఐక్యంగా తమ హక్కుల కోసం పోరాటం కొనసాగించారు



# యూత్ డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలి

**మిర్యాలగూడ, మార్చి 26 ప్రభాతవార్త**

ప్రభుత్వం ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీ ప్రకారం యూత్ డిక్లరేషన్ అమలు చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్ డిమాండ్ చేశారు. ఈనెల 26 డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిరుద్యోగ సమస్యల పరిష్కారానికై ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లనీయకుండా మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులు తెల్లవారుజామున అరెస్టు చేసి నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ భృతి కై బడ్జెట్ లో నిధులు కేటాయించాలని, జాబ్ క్యాలెండర్ ను తక్షణమే విడుదల చేయాలన్నారు. ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి తక్షణమే నోటిఫికేషన్స్ వేయాలని, యువత డిక్లరేషన్ హామీలను అమలు చేయాలన్నారు. రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయాలని, క్రీడా రంగం అభివృద్ధికి 1000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీ



మేరకు యూత్ డిక్లరేషన్ అమలు చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు. లేని పక్షంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామన్నారు. అరెస్ట్ అయిన వారిలో డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పతాని శ్రీను, టూ టౌన్ అధ్యక్షులు వదూద్ తదితరులు ఉన్నారు.

## కరెంటోళ్ల సమ్మెను విజయవంతం చేయండి



**మిర్యాలగూడ, మార్చి 26. ప్రభాకర్ వార్త:.**

విద్యుత్ ఆర్టిసన్ ఆన్ మ్యా న్డ్, పీస్ రేట్ కార్మికుల సమస్యల సాధనకై వచ్చే నెల 8న తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ( టీవీ ఏఈ జెఎసి ) ఆధ్వర్యంలో చేపట్టనున్న కరెంటోళ్ల నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలని జేఏసీ అధ్యక్షులు నెలిమి ఆదిరెడ్డి, కార్యదర్శి నర్సింగ్ రాములు కోరారు. నిరవధిక సమ్మె విజయవంత సన్నాహ క సమావేశంలో భాగంగా గురువారం మిర్యాలగూడ డివిజన్ విద్యుత్ ఆఫీసు ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్హ తల ఆధారంగా ఆర్టీసన్ ఉద్యోగులను కన్వర్షన్ చేయాలని, వారికి ఉమ్మడి రాష్ట్రంలో రూపొందించిన ఏపీ ఎస్సీబీ సర్వీస్ రూల్స్ ను అమలు చేయడంతో పాటు తెలంగాణ విద్యుత్ పంపిణీ, తయారీ సంస్థల ( టీజీఎస్ పి డీసీఎల్, టీజీఎస్)ల్లో అండ్ మాన డ్ వర్కర్లను ఆర్టిజన్ లు గా విలీనం చేయాలన్నారు. విద్యుత్ సంస్థలు 2016 డిసెంబర్ 4 కంటే ముందు అన్ని అర్హతలు ఉండి పని చేస్తూ ఇప్పటికే పరుగు సేవలు ఒప్పంద కార్మికులు కొనసాగుతున్న వారిని ఆర్టీసీ కార్మికులుగా గుర్తించాలన్నారు. సంస్థలో పీస్ రేట్ కార్మికులకు జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనాలు చెల్లించడంతోపాటు 2026 పిఆర్సి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 7 లోగా సమస్యలు పరిష్కరించకుంటే నిరవధికసమ్మెకు వెళ్తామన్నారు. మిర్యాలగూడ హాలియా డివిజన్ నాయకులు వల్లంపట్ల మధు, బయ్యారం అశోక్, పేరుపాక కృష్ణ, గాలిసాబ్ ఉన్నారు. వారి సమ్మెకు 1104 అధ్యక్షులు షఫీ ఖాన్ కార్యదర్శి నరేందర్ రెడ్డి, 327 అధ్యక్షులు వై. ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిపి. రాజేశ్వరరావు, టిఆర్ఎస్ వీకేఎస్ అధ్యక్షుడు తోట వెంకటేశ్వర్లు, కార్యదర్శి సైదులు బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం శ్రీనివాస్, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కొండల్ నాయక్, కార్యదర్శి అశోక్ ఓ సి సంఘం అధ్యక్షులు చిరంజీవి, మైనార్టీ సంఘం అధ్యక్షులు ఎండి రిజ్వాన్ లు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

# ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు అందరు సహకరించాలి

**76.88 కోట్లతో మిర్యాలగూడ మున్సిపల్ బడ్జెట్ ఆమోదం**




**మిర్యాలగూడ, మార్చి 26 ప్రభాతవార్త**

మిర్యాలగూడ మున్సిపాలిటీ లో 20262027 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన బడ్జెట్ రూ.76.88 కోట్ల ఆమోదం తెలిపింది. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మొదటి బడ్జెట్ ప్రవేశపెట్టగా సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 79.70 వ్యయం అంచనా వేశారు. పన్నులు 16.92 కోట్లు పన్నేతర ఆదాయం 9.20 కోట్లు, గ్రాంట్లు 48 కోట్ల 56 లక్షలు, డిపాజిట్లు అప్పుల రూపంలో రెండు కోట్ల 20 లక్షల రూపాయలు చూపించారు మొత్తంగా 76.88 కోట్లు ఆదాయ అంచనా బడ్జెట్ రూపొందించగా, ఈ ఆర్థిక సంవత్సరంలో చార్జెడ్ వ్యయం 20.25 కోట్లు ఇతర నిర్వహణ వ్యయం 48.8 కోట్లు డిపాజిట్లు అడ్వాన్సులు 2.20 కోట్లు మున్సిపల్ పన్ను నుండి అభివృద్ధి పనులు 3.81 కోట్లు రూపంలో మొత్తంగా 79.70 కోట్లు వ్యయంగా చూపించారు. మున్సిపాలిటీకి వచ్చే ఆదాయం నుండి జీతాలు పొరుగు సేవలు ఉద్యోగాల జీతాలు వారు సిద్ధ నిర్వహణ కరెంటు బిల్లులు రుణ వాయిదాల చెల్లింపు, 10 శాతం నిధులతో హరితహారం పనులకు కేటాయించారు. అదేవిధంగా మున్సిపల్ సొంత నిధుల నుండి 1/3 వంతు నిధులను పురపాలక సంఘంలో విలీనమైన ప్రాంతాలు, అభివృద్ధి చెందని ప్రాంతాలు, బలహీన వర్గాల ప్రజలు నివసించే ప్రాంతాలు, మైనార్టీ ప్రజల నివసించే ప్రాంతాలలో, మురికివాడలో ప్రాంతాలలో మౌలిక వసతులు కల్పన కోసం బడ్జెట్లో కేటాయింపులు చేశారు. మిగిలిన మున్సిపాలిటీ నిధులను పార్కులు, వైకుంఠ దామాల అభివృద్ధి, ప్రజా మరుగుదొడ్ల నిర్మాణం సమీకృత సంతల అభివృద్ధి, జంతు వలశాలల నిర్మాణం శాస్త్రీయ పద్ధతిలో డంప్యార్డుల నిర్వహణ, వివిధ వార్డులలో అభివృద్ధి పనులకు కేటాయింపులు చేశారు. ఈ ఆర్థిక సంవత్సరానికి గాను ఆదాయ వ్యయాలను క్లుప్తంగా వివరించారు. ఆ తర్వాత సాధారణ సమావేశం నిర్వహించి 23 అంశాల ఏజెండాను సభ్యుల ముందు ఉంచగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఇందులో ప్రధానంగా స్థానిక ఎన్టీఆర్ మున్సిపల్ కాంప్లెక్స్ లో ఉన్న 180 షాపులకు బహిరంగ వేలం నిర్వహించుటకు సభ్యులు ఆమోదం తెలిపారు. ప్రస్తుత వేసవి కాలం దృశ్య పట్టణంలో నీటి ఎద్దడి లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాటర్ సప్లై మెయింటెనెన్స్, వివిధ వార్డులలో ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా కోసం తీసుకోవాల్సిన చర్యల పై సమావేశం ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా హాజరైన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ముందుగా మాట్లాడుతూ పట్టణాభివృద్ధికి రాజకీయాలకతీతంగా సహకరించాలని కోరారు. అన్ని రంగాలలో పట్టణాన్ని అభివృద్ధి చేసి జిల్లాలోని మున్సిపాలిటీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. పట్టణాభివృద్ధి కోసం కౌన్సిలర్లు తమ వంతు కృషి చేయాలని కోరారు. మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్ ఇంజనీర్ వెంకన్న, ట్రాన్స్కో డి ఈ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## 28వ తేదీన ఆత్మకూర్ ఎం అంగడి సంత వేలం పాట

**ఆత్మకూర్ ఎం మార్చి 26 ప్రభాతవార్త.**

ఆత్మకూరు ఎం మండల కేంద్రంలో ఈ నెల 28వ తేదీన అంగడి సంత వేలంపాట నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ బి సు ధనలక్ష్మి ్మ చందర్ గౌడ్ విలేకరులకు తెలిపారు. మండల పరిసర ప్రాంతాల ప్రజలు వ్యాపారస్తులకు తెలియజేస్తున్నాం ఎవరైనా సంత వేలం పాటల పాల్గొనొచ్చని తెలిపారు 28వ తేదీన శనివారం మధ్యాహ్నం 12:30 గంటలకు పశువుల సంతకు 50,000, త్రై బజార్ కు 15000 నగదు రూపంలో డిపాజిట్ చెల్లించాలని కోరనైనది. అనంతరం వేలంపాట నిర్వహిస్తారు




## విద్యార్థులకు అధ్యయన కుర్చీల బహుకరణ

**మాడుగులపల్లి, మార్చి 26ప్రభాత వార్త**



ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థుల కు, సహాయం చేయాలనే సదుద్దేశం తో, కన్నెకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9,10 తరగతి చదువుతున్న విద్యార్థులకు దాదాపు 18000 రూపాయలతో కూడిన అధ్యయన కుర్చీలను ( స్టడీ చైర్స్ ) లను, ధర్మా పురం గ్రామ మాజీ సర్పంచ్ చింత రెడ్డి సైదిరెడ్డి, సీత దంపతులు, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయు లు కార్లోస్ తో కలసి విద్యార్థులకు అందచేశారు. కార్యక్రమంలో, పాఠశాల ఉపాధ్యాయులు, శ్యాం కుమార్, సరస్వతి, రవీందర్ రెడ్డి, పి డి యుగంధర్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ తదితరులున్నారు.

## మిర్యాలగూడలో నేటి నుంచి శ్రీ మహాలక్ష్మియాగము



**మిర్యాలగూడ, మార్చి 26 ప్రభాతవార్త**

శ్రీ భూగోద సమేత గోవిందా పెరుమాళ్ళ శ్రీ మద్వేద మార్గ ప్రతిష్టాపన చార్యులు, ఉభయ వేదాంతప్రవర్తకాచార్యులు, పరమహంస పరివ్రాజకా చార్యులు, శ్రీ భాష్యకార సిద్ధాంత పీఠ వ్యవస్థాపక చార్యులు శ్రీ భూషిత శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీ రామచంద్రరామానుజ జీయర్ స్వామివారి సంకల్పంతో వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ నెల 27 (శుక్రవారం) నుంచి ఏప్రిల్ 1 (బుధవారం) వరకు మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంప్ గ్రౌండ్ లో శ్రీ మహాలక్ష్మి ్మ యాగము నిర్వహిస్తున్నారని యాగ మహోత్సవ కమిటీ సభ్యులు, రైస్ మిల్లర్స్ కోశాధికారి గందె రాము, రేపాల పురుషోత్తం రెడ్డి, గూడూరు శ్రీనివాసరావులు తెలిపారు. ఏర్పాట్లు పూర్తయినట్లు వారు పేర్కొన్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

**ఆత్మకూరు ఎం మార్చి 26 ప్రభాత వార్త.**



ఆత్మకూరు ఎం మండల కేంద్రంలో అంగడి బజార్లో సీతారాముల కళ్యాణం సందర్భంగా హనుమాన్ టెంపుల్ లో గురువారం నాడు తుమ్మల మురళీధర్ రెడ్డి దంపతులు ఆధ్వర్యంలో ఘనంగా కళ్యాణం నిర్వహించారు ఈ కళ్యాణంలో వ్యాపారవేత్త ముఖ్యఅతిథిగా ఏనుగు కరుణాకర్ రెడ్డి. జితేందర్ రెడ్డి యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ జీ నగేష్ ,కాశీనాథ్, నాగం సత్తిరెడ్డి, రాగటి మచ్చ గిరి, తుమ్మల నర్సిరెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారం కొరకే సిపిఐ పార్టీ ఇంటి బాట

### సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

*హుజూర్ నగర్ టౌన్, మార్చి 26, ప్రభాతవార్త :*

రాష్ట్రంలోని ప్రజా ప్రాధాన్యత ఉండి ప్రభుత్వం ద్వారా సమస్యలను పరిష్కరించేందుకై ఏప్రిల్ 1 నుండి 10 వరకు ఇంటింటికి సిపిఐ కార్యక్ర మాన్ని చేపడుతున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు



అన్నారు. గురువారం హుజూర్ నగర్ లో సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో సిపిఐ సందేశాన్ని ప్రతి ఇంటికి నేరుగా తెలియజేస్తామన్నారు రు.ప్రజా సమస్యలను తెలుసుకోవ డం, ప్రభుత్వ వైఫల్యాలపై సిపిఐ పార్టీ చేయనున్న విధానాలపై ప్రజలకు అవగాహ నకల్పిస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యు లు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీను, కొప్పోజు సూర్యనారాయణ, దేవ రం మల్లేశ్వరి, దొంతగాని సత్య నారాయణ,జడ శ్రీనివాస్, యల్లా వుల రమేష్,కందుల వెంకటేశ్వ ర్లు,చేన్నగాని సైదులు, జడ వెంక న్న,కోటమ్మ తదితరులు పాల్గొన్నా రు.

## ప్రజా నాయకుడు దివంగత కామ్రేడ్ ధర్మభిక్షం

*హుజూర్ నగర్ టౌన్, మార్చి 26, ప్రభాతవార్త:*

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతంలో తెలంగాణ సాయుధ పోరు ప్రజా సమస్యల పరిష్కారం కొరకు పోరాడిన గొప్ప ప్రజా నాయ కుడు దివంగత కామ్రేడ్ ధర్మభిక్షమని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వ ర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల



రాములు,పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు లు అన్నారు. గురువారం హుజూర్ నగర్ లోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ జాతీ య నాయకులు దివంగత కామ్రేడ్ ధర్మభిక్షం వర్ధంతి సందర్భంగా అయన చిత్రప టానికి నాయకులు పూల మాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ నాడు నల్లగొండ జిల్లాలో 3 నియోజకవర్గాల నుంచి 3 సార్లు వరుసగా ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ విజయాలు సాధించి అరుదైన ఘనతను సొంతం చేసుకున్న మ హా నాయకుడు అయన అన్నారు. నల్లగొండ ఎంపి వరుసగా రెండుసా ర్లు విజయం సాధించి పేద ప్రజల, గీత కార్మికుల సమస్యల పరిష్కా రం కొరకు పోరాడిన ఆదర్శ కమ్యూ నిస్టు నాయకుడు అన్నారు. ఈ కా ర్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీను, కొప్పోజు సూర్యనారాయణ, దేవరం మల్లే శ్వరి, దొంతగాని సత్యనారాయణ, జడ శ్రీనివాస్, యల్లావుల రమేష్, కందుల వెంకటేశ్వర్లు చేన్న గాని సైదులు, జడ వెంకన్న కోటమ్మ తదితరులు పాల్గొ న్నారు.

## బొత్తలపాలెం పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

*పాలకీడు మార్చి 26, ప్రభాతవార్త*

పాలకవీడు మండలం బొత్తలపాలెం గ్రామంలోని పీఎంశ్రీ ఎంపీపీస్ బొత్తలపాలెం పాఠశాల లో స్వపరిపాలన దినోత్స వం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు గా తమ యెక్క ప్రతిభ ను ప్రదర్శించి చాలా చక్కగా విద్యార్థుల కు పాఠాలు చెప్పారు. ఈ కార్యక్రమం వలన పిల్లలు లో వున్నా నీగుడమైన శక్తి బయటకు వస్తుందని మరియు విద్యార్థులు తమ భవిష్యత్ లో ముందుకు వెళ్ళడానికి, మంచి స్థాయి కి వెళ్ళడానికి ఇప్పుడు వారు చేసే రోల్ అనేది చాలా ఉపయోగపడుతుంది అని ప్రధానోపాధ్యాయులు ప్రగడ శేఖర్ అన్నారు. ఈ రోజు స్వపరిపాలన కార్యక్రమం లో కలెక్టర్ గా టంగుటూరి భవ్యశ్రీ, జిల్లా విద్యాశాఖ అధికారి గా కడప అవంతిక, ఎంపీపీ గా పోతుగంటి యామిని, ఎంపీడీఓ గా పాలకట్ల వర్షిత, మార్తా సాయిరాం, ఎమ్మార్వో గా నాగేల్లి జగన్, పోతుగంటి మను, మండల విద్యాశాఖ అధికారి గా బొమ్మకంటి మహాలక్షి శ్రీ, ప్రధానోపాధ్యాయులు గా షేక్ సన, మరియు టీచర్లు ఉపాధ్యాయులు గా యాక్టింగ్ చేశారు.



## మేనిఫెస్టోలో ప్రకటించిన యూత్ డిక్లరేషన్ ను అమలు చేయాలి

*హుజూర్ నగర్ క్రైమ్, మార్చి26 , ప్రభాతవార్త:*

శాసనసభ ఎన్నికల ప్రచారం లో కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన యూత్ డిక్లరేషన్ ను వెంటనే అమలు చేసి అన్ని ప్రభుత్వ ఉద్యోగ ఖాళీల భర్తీకి తక్షణమే నోటిఫికేషన్లు విడుదల చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య పట్టణ కార్యదర్శి మీసాల వీరబాబు, అధ్యక్షుడు ఇందిరాల నరేష్ లు డిమాండ్ చేశారు . నిరుద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఛలో అసెంబ్లీ ముట్టడి




కార్యక్రమానికి తరలి వెలుతున్న డి వై ఎఫ్ ఐ పట్టణ కమిటీ సభ్యులను గురువారం తెల్లవారుజామున పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. స్టేషన్ ఆవరణలో ఆందోళన చేపట్టి న అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన యూత్ డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలని కోరారు . జాబ్ నోటిఫికేషన్ లు విడుదల చేసి నిరుద్యోగ సమస్య ను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు . గ్రాడ్యుయేషన్ చేసిన ప్రతి నిరుద్యోగికి నెలకు రూ. 4,000 నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నారు . రాజీవ్ యువ వికాస్ పథకాన్ని తక్షణమే అమలు చేసి క్రీడా రంగం అభివృద్ధికి రూ 1000 కోట్లు కేటాయించాలని కొరారు . తమ న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడుతుంటే పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య హక్కులపై దాడిచేయడమే అని వారు మండిపడ్డారు . అరెస్టు అయిన వారిలో పట్టణ కమిటీ సభ్యులు రామాల అనిల్, నక్కినబోయిన శంకర్, గొబ్బి రాము, సాయి, సైదులు తదితరులు ఉన్నారు

## కల్యాణ లక్ష్మి పథకం పేద కుటుంబాలకు వరం

*చింతలపాలెం ( ప్రభాత వార్త ) మార్చి 26:*

కల్యాణ లక్షి శ్రీ పథకం పేద కుటుంబాలకు ఒక వరమని తహసీల్దార్ సూరయ్య అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో గాంధీ నగర్ తండా, నక్కగూడెం, కొత్తగూడెం, ఎర్రకుంట తండా గ్రామాలకు చెందిన 32 మంది లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను అందజేశారు. ఆడ పిల్లల తల్లి తండ్రులకు ఈ పథకం ద్వారా అందుతున్న నగదు ఆసరాగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కొత్తగూడెం సర్పంచ్ మాలావత్ శారద, నాయకులు సీతరెడ్డి, హుస్సేన్, వీరబాబు, వెంకట రెడ్డి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.






## నేటి నుండి నక్కగూడెం గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణ మహోత్సవ వేడుకలు

*చింతలపాలెం ( ప్రభాతవార్త ) మార్చి 26:*

నేటి నుండి నక్కగూడెం గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి 47 వ వార్షికోత్సవ కల్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు గురువారం గ్రామ సర్పంచ్ శ్రీను నాయక్, ఉప సర్పంచ్ తోట వీరయ్య, గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు తెలిపారు. నేడు ఉదయం జరగనున్న సీతారాముల స్వామివారి కల్యాణ వేడుకల్లో గ్రామ ప్రజలు పరిసర ప్రాంతాల ప్రజలు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించాలన్నారు. అదే విధంగా ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా గ్రామంలో అందరూ ఐక్యతతో కలిసి 28, 29, 30 తేదీలలో పలు విభాగాలలో ఆంధ్ర, తెలంగాణ ఎద్దులు బండలాగుడు ప్రదర్శనలు, కోలాటం పోటీలు, ట్రాక్టర్ ట్రాలీ తో రివర్స్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని, పరిసర ప్రాంతాల ప్రజలు, రైతన్నలు పోటీలను వీక్షి ంచాలన్నారు. అంతేకాకుండా సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## జాతీయలోక్ అదాలత్ సభ్యుల నియామకం

*హుజూర్ నగర్ క్రైమ్, మార్చి26, ప్రభాతవార్త:*

ఈనెల 28న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ న్యాయ సేవా కార్యక్రమానికి హుజూర్ నగర్ కోర్టులో సభ్యులను నియమిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి లక్షి శ్రీశారద ఉత్తర్వులు జారీ చేశారు. బార్ కౌన్సిల్ సబ్యులు ఈ మేరకు గురువారం ప్రకటనలో తెలిపారు . జిల్లా రెండవ అదనపు కోర్టు హుజూర్ నగర్ లోక్ అదాలత్ సభ్యులుగా కమతం నాగార్జున అడ్వకేట్ ను నియమిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.లక్షి శ్రీ శారద ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కోర్టుకు ప్రిసైడింగ్ అధికారిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్షీ శ్రీశారద వ్యవహరించనున్నారు. సీనియర్ సివిల్ జడ్జి కోర్టు లోక్ అదాలత్ సభ్యులుగా మీసాల అంజయ్య, ప్రిసైడింగ్ అధికారిగా కోదాడ సీనియర్ సివిల్ జడ్జి కె సురేష్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు కు లోక్ అదాలత్ సభ్యులుగా సిహెచ్ మహేష్, ప్రిసైడింగ్ అధికారిగా పి మారుతి ప్రసాద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు సభ్యులుగా గొట్ట ప్రశాంత్, ప్రిసైడింగ్ అధికారిగా షేక్ ఆయేషా సరిన్ నియమితులయినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు చెప్పారు . ఈనెల 28 నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ఈ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ సభ్యులు మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ ప్రతి ఒక్కరు సద్వినియోగించుకోవాలని కోరారు.

## హోమియో వైద్యముతో అనారోగ్యసమస్యలు తొలుగుతాయి

*మేళ్ళచెరువు మార్చి 26 ప్రభాతవర్త:*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీస్వయంభూ శంభులింగేశ్వర స్వామివారి ఆలయ ప్రాంగణములో గురువారం కృష్ణమాచార్య ఆధ్యాత్మిక సేవాసంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత హోమియో వైద్య శిభిరమును కార్యనిర్వహణాధికారి నాగేళ్ళ శంభిరెడ్డి ప్రారంభించారు. ఈ సంధర్భముగా పలువురు ప్రముఖ హోమియోపతి వైద్యులు మాట్లాడుతూ హోమియోపతి వైద్యము ద్వారా హోమియో మందుల ద్వారా అనారోగ్య సమస్యలు తొలిగి ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు. హోమియో వైద్యము గురించి ఉపయోగాల గురించి సుధీర్ఘముగా వివరించారు. ఉచితముగా వైద్యపరీక్షలు నిర్వహించి, ఉచితముగా మందులను అందచేసారు. ఈ కార్యక్రమాలలో పలువురు వైద్యులు, స్థానిక పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.



# గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలి

**ఆలేరు, మార్చి 26 (ప్రభాతవార్త):**

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న నిరుపేదలకు వెంటనే ఇంటి స్థలాలు కేటాయించి, ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కొలనుపాక గ్రామంలోని సర్వే నంబర్ 8లో సుమారు 70 మంది నిరుపేదలు వేసుకున్న గుడిసెలను ఆయన సిపిఐ జిల్లా నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ



సందర్భంగా పేదలకు నివాస స్థలం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని గుర్తించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే స్పందించి నిరుపేదలకు నివేశ స్థలాలు కేటాయించడంతో పాటు తాగునీరు, విద్యుత్ వంటి ప్రాథమిక సదుపాయాలు కల్పించాలని కోరారు. పేదల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, ఎండి ఇమ్రాన్, చిగుర్ల లింగం, మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్‌రోడ్డు భద్రతా అవగాహన సదస్సు...

**. రాజాపేట, మార్చి 26 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం "అరైవ్ అలైవ్ ( అరైవ్, లైవ్ )లో భాగంగా గురువారం రాజపేటలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలో ప్రత్యేక అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి యాదగిరిగుట్ట సీఐ మాదాసు శంకర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు రోడ్డు భద్రతపై విలువైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిఐ శంకర్ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. రోడ్డు భద్రత కేవలం వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాకుండా సామాజిక బాధ్యత కూడా అని ఆయన పేర్కొన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, అలాగే



కార్లలో ప్రయాణించే వారు సీటుబెల్ట్ వినియోగించడం అలవాటు చేసుకోవాలని సూచించారు. అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం (డ్రంక్ అండ్ డ్రైవ్), డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించడం వంటి ప్రమాదకర అలవాట్లు ప్రాణాపాయానికి దారితీస్తాయని హెచ్చరించారు. సైబర్ నేరాల పట్ల కూడా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదని, వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు ఇతరులకు తెలియజేయకూడదని, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించారు. ముఖ్యంగా 18 నుండి 40 సంవత్సరాల మధ్య వయస్సు గల యువత రోడ్డు ప్రమాదాలకు ఎక్కువగా గురవుతున్నారని, అందువల్ల విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా ఈ అంశాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజపేట ఎస్ఐ లింగారెడ్డి , ఏఎస్ఐ ప్రకాష్, పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ పోతంశెట్టి సుధాకర్ పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులందరూ రోడ్డు నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ సురక్షితంగా ప్రయాణిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమ నినాదం "సేఫ్ రోడ్స్ రెస్పాన్సిబిల్ డ్రైవింగ్ సేవ్డ్ లైవ్స్ " ను ప్రతిధ్వనింపజేశారు.

# వార్తకు స్పందన- ఆలయంలో టెండర్ల అవకతవకలపై ఈఓకు ఫిర్యాదు

## ఫిర్యాదుదారునికి ఫోన్ కాల్ బెదిరింపులు

**యాదగిరిగుట్ట మార్చి 26 (ప్రభాతవార్త ):**

"తెలంగాణ తిరుపతి"గా ప్రసిద్ధి చెందిన యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో, వార్త దినపత్రికలో ఈనెల 25వ తేదీన వచ్చిన యాదాద్రి దేవస్థానం లో టెండర్ ప్రక్రియలు అక్రమాల ఆరోపణలు అనే శీర్షికపై వచ్చిన కథనానికి స్థానికులు స్పందించారు. అక్రమాలను నిలదీయాలని ఉద్దేశంతో స్థానిక వెంకటేష్ అనే భక్తుడు భక్తుడు ఏవో కు రాత పూర్వకంగా ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదుదారునికి టెండర్ దారులు అతి తక్కువ వేలంపాటలు తీసుకున్న టెండర్దారులు ఫిర్యాదు దారుడు వెంకటేష్ కు ఫోన్ చేసి బెదిరించారని ఆరోపణలపై ఆయన స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడని సమాచారం. ఇటీవల నిర్వహించిన టెండర్ల ప్రక్రియలో అవకతవకలకు సంబంధించి తీవ్రమైన ఆరోపణలు వెలుగులోకి వచ్చాయని ఫిర్యాదుదారుడు వెంకటేష్ తెలిపారు. గత సంవత్సరాలతో పోలిస్తే, తాజా టెండర్ల వల్ల ఆదాయంలో దాదాపు 75 తగ్గుదల నమోదైన "ట్లు గమనించబడిందని ఆయన అన్నారు. లక్ష్మీ పుష్కరిణి సమీపంలో శీతల పానీయాలు, ఐస్ క్రీమ్ మరియు వాటర్ బాటిళ్ల అమ్మకాలకు సంబంధించిన టెండర్లు సుమారు ..6 లక్షలకు ఖరారు కాగా, గతంలో వీటి ద్వారా ..24 లక్షల కు పైగా ఆదాయం సమకూరిందని ,అదేవిధంగా బనియన్లు, లుంగీలు మరియు టవల్స్ టెండర్ల ద్వారా వచ్చే ఆదాయం సుమారు ..16 లక్షల నుండి ..4.10 లక్షలకు పడిపోయిం దని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆలయ ఆదాయానికి ఇంత భారీ నష్టం వస్తున్నప్పటికీ దేవస్థానం అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారని అన్నారు. తన భద్రతకు భయపడి, ఫిర్యాదు దారుడు యాదగిరిగుట్ట టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి అధికారికంగా ఫిర్యాదు చేశారు.

## వైభవంగా శ్రీమద్ భగవద్గీత జ్ఞాన మహా యజ్ఞం



**తుర్కపల్లి, మార్చి 26 ప్రభాతవార్త**

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో శ్రీమద్ భగవద్గీత జ్ఞాన మహా యజ్ఞం వైభవంగా నిర్వహించారు. హరే రామ హరే కృష్ణ భక్తబృందం అధ్యక్షుడు చెడదీపు సత్యనారాయణ ,నల్ల విష్ణు, ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు ముగ్గురు పుణ్య దంపతులతో కలిసి నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రీరామ ముందు రోజు ఈ యజ్ఞాన్ని నిర్వహించడం ఆలయ కమిటీకి ఆనవాయితీగా కొనసాగుతోంది తదుపరి రోజు జరుగుతున్న శ్రీ సీతారాముల కళ్యాణం నిర్విఘ్నంగా సాఫల్యవంతంగా జరగాలని గ్రామంలో సుభిక్షం నెలకొనాలని ఆకాంక్షిస్తూ ఈ యజ్ఞాన్ని నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. యజ్ఞంలో భాగస్వాములై ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ,భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఫైర్ సేఫ్టీపై అవగాహన

**ఆలేరు, మార్చి 26 ప్రభాతవార్త :**



ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం ఫైర్ సేఫ్టీపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఫైర్ ఆఫీసర్ అబ్దుల్ హమీద్ ఆసుపత్రి సూపరింటెండెంట్ స్వప్న రాథోడ్, వైద్యులు, సిబ్బంది,ప్రజలకు అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు మంటలను ఎలా ఆర్పాలి, ప్రమాద స్థలం నుండి సురక్షితంగా ఎలా బయటపడాలి, ఇతరులను ఎలా రక్షించాలి వంటి అంశాలను ప్రాక్టికల్‌గా వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది శ్రీనివాస్, నరేష్, మల్లేషం, . కర్ణాకర్ పాల్గొన్నారు.

# యాదగిరి గుట్ట వార్త

## ధర్మ బిక్షం ఆశయా లను ముందుకు తీసుకెళ్లాలి



**మోటకొండూర్, మార్చి 26, ప్రభాతవార్త:**

ధర్మ బిక్షం ఆశయా లను ముందుకు తీసుకెళ్లాలని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శ గీత పనివార సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొలగాని సత్యనా రాయణ అన్నారు. మండల కేంద్రంలో గురువారం బొమ్మగాని ధర్మక్షం 15వ వర్ధంతి నిర్వహించారు. బోలగాని సత్యనారాయణ, గాద గాని మాణిక్యం బిక్షం చిత్రప టానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. స్వతంత్ర సమరయోధుడు తెలంగాణ సాయుధ పోరాట వీరుడు గీతాంజలి బంధు వుడు ప్రజల మనిషి అని కొనియా డారు. ఈ కార్యక్రమంలో బీరకాయల మల్లేష్, జీవికెలపల్లి పాండు, బీరకాయల మధు, ఎండి గుంశీ,ఎర్ర కృష్ణయ్య, బీరకాయల పోశయ్య, మొగిలిపాక యాదయ్య, తంబాల మధు, బీరకాయ రాములు, వడ్డబోయిన అచ్చయ్య, రాములు, మొగిలిపాక బిక్షపతి, బీరకాయల మైసయ్య, బీరకాయలు సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



**తుర్కపల్లి, మార్చి 26 ప్రభాతవా ర్త**

వీరారెడ్డిపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచు తునికి లక్ష్మి రామ్ రెడ్డి ప్రారంభించారు . ఈ సందర్భంగా డాక్టర్ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఉన్న గేదలు, ఆవులకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తుగా టీకాలు ఇప్పించాలని కోరారు. గ్రామంలో 128 పశువులకు టీకాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఎస్ ఏ శేఖర్, వెటర్నరీ అసిస్టెంట్లు రాఘవేంద్ర, సంశుద్దిన్ గోపాలమిత్రలు హర్ష, మహేష్ ,ప్రవీణ్ రైతులు పాల్గొన్నారు

## శ్రీ ఆంజనేయ స్వామి వారికి అష్టోత్తర కలశాభిషేకం

**తుర్కపల్లి ,మార్చి 26 ప్రభాతవా ర్త**

తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీ ఆంజనేయస్వామి వారికి అష్టోత్తర కలశాభిషేకం, పంచామృతాభిషేకం, శ్రీ సీతారామచంద్రస్వామి, శ్రీ ఆంజనేయ స్వామి మూలమంత్ర సహిత రుద్ర హోమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం భక్తులు సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. భక్తులు భక్తిశ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.. ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితుడు రమాకాంత్ శర్మ, ప్రేమ్ కిషోర్ పాండే ,సర్పంచ్ సోమల వెంకటేశం, ఆలయ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శుక్రవారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్ తెలిపారు. ఉదయం సీతారాముల స్వామివారికి పంచామృత అభిషేకాలు, మధ్యాహ్నం శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం ,రాత్రికి స్వామివారి పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు స్వామి వారి కళ్యాణం లో భక్తులందరూ సాంప్రదాయ దుస్తులతో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని కోరారు

## సూర్యాపేట లో వెయ్యి సంవత్సరాల జ్యోతిర్లింగ దర్శనం

**సూర్యాపేట టౌన్, మార్చి 26, ప్రభాతవార్త**

:వెయ్యి సంవత్సరాల చరిత్ర కలిగిన సోమనాథ్ మూల విరాట్ జ్యోతిర్లింగ దివ్య దర్శనం ను సూర్యాపేట పట్టణ భక్తులు దర్శించుకున్నారు.గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రవి మహల్లో సూర్యాపేట ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోమనాథ్ మూల విరాట్ జ్యోతిర్లింగాన్ని పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకున్నారు.భారతదేశంలోని జ్యోతిర్లింగాల్లో మొదటిదైన వెయ్యి సంవత్సరాల చరిత్ర కలిగిన సోమనాథ్ జ్యోతిర్లింగ ఆలయాన్ని గజని మహ్మద్ ధ్వంసం చేసిన తరువాత అందులోని మూల విరాట్ జ్యోతిర్లింగాన్ని అగ్ని హోత్రి బ్రాహ్మణులు గోప్యంగా దాచి నేటి వరకు పూజలు నిర్వహిస్తున్నారు. వెయ్యి సంవత్సరాల చరిత్ర కలిగిన సోమనాథ్ మూల విరాట్ జ్యోతిర్లింగం నేటి వరకు మన కళ్ళకు అందనిది. జ్యోతిర్లింగాలను సూర్యాపేట పట్టణ ప్రజలకు బ్రహ్మర్షి రిషి దేవ వ్రత్ జి,




సూర్యాపేట ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆ అదృష్టాన్ని కలిగించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజీ మున్సిపల్ చైర్మెన్ జుట్టుకొండ సత్య నారాయణ,చలమల్ల నరసింహ, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు వంగవీటి రమేష్, ముద్ద భిక్షపతి యాదవ్, బిల్లా కేశవులు, సందీప్, బాణాల శ్రీనివాస్ రావు, రాధా, భరద్వాజ్, రాధాకృష్ణ, నరేందర్ ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## మానవజన్మ అద్భుతమైంది విద్యార్థులు తల్లిదండ్రులను ఉపాధ్యాయులను గౌరవించాలి

**సూర్యాపేట టౌన్, మార్చి 26, ప్రభాతవార్త:**

మానవజన్మ అద్భుతమైందని విద్యార్థిని, విద్యార్థులు జీవితాన్ని వృధా చేసుకోవద్దని తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించినప్పుడే జీవితానికి సార్థకత చేకూరుతుందని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ లో గురువారం ఎస్ ఎల్ ఎస్ స్కాలర్స్ స్కూల్ కరస్పాండెంట్ చీకూరి సాయికృష్ణ రేవతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రేపటి పౌరుల నిర్మాణం వ్యాఖ్యాత, భారతదేశ ప్రఖ్యాత వక్త, శ్రీ వేణు కళ్యాణ్ ప్రత్యేక కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు సమయాన్ని వృధా చేసుకోవద్దని జీవితం ఎంతో గొప్పదని, సెల్ ఫోన్ లకు దూరంగా ఉండి లక్ష్యసాధన పై దృష్టి పెట్టి పాఠశాలకు,



తల్లిదండ్రులకు పేరు తెచ్చేలా కృషి చేయాలని కోరారు. విద్యార్థుల్ని ఎలా తీర్చిదిద్దాలి, తల్లిదండ్రులకు ఎలా మార్గ నిర్దేశం చేయాలి, ఉపాధ్యాయులను శక్తివంతం చేసేలా వేణు కళ్యాణ్ ద్వారా వ్యక్తిత్వ వికాస కార్యక్రమం ఏర్పాటు చేయటం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ప్రముఖ వైద్యులు ఊర రామ్మూర్తి యాదవ్, ఈద ప్రవీణ్, బైరు శైలేందర్ గౌడ్, ఎస్ ఎల్ ఎస్ స్కాలర్స్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ఫలితాల్లో ఆజాద్ ప్రభంజనం



**మోతె మార్చి 26 ప్రభాత వార్త..**

గురుకుల, నవోదయ ఫలితాలలో మండల పరిధిలోని మామిల్లగూడెం గ్రామంలో గల అజాద్ కోచింగ్ సెంటర్ ప్రభంజనం సృష్టించింది. 92 మంది విద్యార్థులు పరీక్ష రాస్తే 89 సీట్లు సాధించినట్లు చైర్మన్ జానీ మియా తెలిపారు. కోచింగ్ సెంటర్ అత్యుత్తమ ఫలితాలు సాధించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, హర్షం వ్యక్తం చేస్తున్నారు.. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సైదమియా ప్రిన్సిపల్ సఫియా, గురుకుల ఇంచార్జ్ వేముల రమేష్, ఉపాధ్యాయులు చాంద్ పాషా, గజ్జి సైదులు, మల్లేష్ గోదా సునీల్ రెడ్డి. రాములు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి హమాలీ సంఘం అండ

**జాజిరెడ్డిగూడెం మార్చి 26 (ప్రభాత వార్త)**

: లక్ష్మీ నరసింహ హమాలీ సంఘం ఆధ్వర్యంలో సంఘ సభ్యుడు కట్టెల నరేష్ తండ్రి కట్టెల ఈశ్వరయ్య మరణించడంతో వారి కుటుంబానికి అండగా నిలిచారు.ఈ సందర్భంగా సంఘం తరఫున 50 కిలోల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందజేసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఇలాంటి క్లిష్ట సమయంలో సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో హమాలీ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సీ యాక్షన్ ప్లాన్ దరఖాస్తుల గడువు పొడిగింపు

**అడ్డగూడూరు, మార్చి 26 (ప్రభాత వార్త):**

ఎస్సీ యాక్షన్ ప్లాన్ 202526 కింద వివిధ స్వయం ఉపాధి పథకాల కోసం దరఖాస్తు చేసుకునే గడువును వచ్చే నెల 2వ తేదీ వరకు పొడిగించినట్లు ఎంపీడీవో శంకరయ్య గురువారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ పథకాల కింద ఈవీ ద్విచక్ర, త్రిచక్ర వాహనాలు, సోలార్ పంపు సెట్లు, అందుబాటులో ఉన్నాయని వివరించారు. మండల పరిధిలో అర్హులైన ఎస్సీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు

## ధర్మ బిక్షం ఆశయ సాధన కృషి చేద్దాం



**ఆత్మకూర్ ఎం మార్చి 26 ప్రభాతవార్త.**

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మాజీ ఎంపీ కామ్రేడ్ ధర్మబిక్షం గౌడ్ ఆశయ సాధనకై కృషి చేద్దామని గౌడ సంఘం సొసైటీ అధ్యక్షుడు పంజాల నరసయ్య గౌడ్ అన్నారు గురువారం నాడు మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు వద్ద కామ్రేడ్ ధర్మ బిక్షం 15వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా రాష్ట్ర గౌడ సంఘం నాయకుడు బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ నిత్యం గౌడ సంఘానికి కార్మికుల సమస్యల కోసం పోరాడిన వ్యక్తి ధర్మబిక్షమని ఆయన కొనియాడారు .ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ఉపాధ్యక్షుడు నాతి రాజు గౌడ్ రంగ సత్యనారాయణ గౌడ్ పొన్నగాని జహంగీర్ గౌడ్ రంగస్వామి గౌడ్ బొడిగ వెంకన్న గౌడ్, బూడిద నాగరాజు ,లోడి శ్రీనివాస్ పరకాల నరసయ్య పరకాల శంకరయ్య ,ముద్దసాని సిద్దులు పోతగాని మల్లేష్ గౌడ్ రంగ శేఖరు ,పరకాల వెంకన్న రాంబాబు చెరుకు విష్ణు ,బబ్బురి లింగం రాగటి మచ్చగిరి, మల్లం నవీను, పరకాల రమేష్ , లోడి రవి కోలసోమేషు ,లోడి మధు పల్సర్ శ్రీరాములు బూడిద శేఖరు తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ స్వయం ఉపాధి పథకాల దరఖాస్తులకు ఏప్రిల్ 2 వరకు గడువు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో 202526 సంవత్సరానికి ఎస్సీ కుటుంబాల ఆర్థికాభివృద్ధి కోసం వివిధ స్వయం ఉపాధి పథకాలను అమలు చేస్తున్నారు. ఈ పథకాల కోసం అర్హులైన లబ్ధిదారులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల చివరి తేదీని ఏప్రిల్ 2, 2026 వరకు పొడిగించడం జరిగిందని,రవాణా రంగంలో విద్యుత్ ద్విచక్ర, మూడు చక్రాల వాహనాలు, వ్యవసాయ రంగంలో డ్రోన్లు, యంత్రాల హైరింగ్ సెంటర్లు, సోలార్ పంప్ సెట్లు, పశుసంవర్ధక రంగంలో పాడి గేదెలు, పట్టు పరిశ్రమ, ఉద్యానవనం వంటి పథకాలు అందుబాటులో ఉన్నాయన్నారు.బ్యాంకు రుణంతో పాటు 100 శాతం సబ్సిడీతో చిన్న నీటిపారుదల, విద్యుదీకరణ పథకాలు కూడా అమలు చేస్తున్నారన్నారు. ఐటీ, రవాణా, హాస్పిటాలిటీ, నిర్మాణ రంగాల్లో శిక్షణలు ఇవ్వబడనున్నాయని, గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలు, పట్టణాల్లో రూ.2 లక్షల లోపు ఉన్న ఎస్సీ కుటుంబాలు అర్హులు. పథకం ప్రకారం వయస్సు 18 నుండి 60 సంవత్సరాల మధ్య ఉండాలని,దరఖాస్తుదారులు ఆధార్, రేషన్ కార్డు, ఆదాయ, కుల ధృవీకరణ



పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ (రవాణా పథకాలకు), పట్టాదారు పాస్‌బుక్ వంటి పత్రాలు జతచేయాలని,మహిళలకు 33!! శాతం, దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్ కల్పించగా, నైపుణ్యం, అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. దళిత బంధు పథకం పొందిన వారు ఈ పథకాలకు అర్హులు కాదని స్పష్టం చేశారు.ఆన్‌లైన్‌లో నమోదు చేసిన దరఖాస్తులను డౌన్‌లోడ్ చేసి సంబంధిత పత్రాలతో కలిసి ఎంపీడీవో లేదా మున్సిపల్ కమిషనర్ కార్యాలయాల్లో సమర్పించాలని అధికారులు సూచించారు.ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఎస్సీ కుటుంబాలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ కోరారు.




## శ్రీరామనవమికి ముస్తాబైన ఆలయాలు



**తుంగతుర్తి . మార్చి 26. ప్రభాతవా**

శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని మండలంలోని వివిధ దేవాలయాలు అంగరంగ వైభవంగా ముస్తాబయ్యాయి. సందర్భంగా భక్తులు ఆలయానికి వివిధ రకాల రంగులతో అలంకారప్రాయంగా ఆలయాలను తయారు చేశారు. నేడు శ్రీరామనవమి సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి, కర్విరాలలోని రామాలయంలో కళ్యాణ మహోత్సవం జరుగుతుంది. కావున కళ్యాణానికి ముందు రోజు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పసుపు కొట్టే కార్యక్రమాన్ని ఘనంగానిర్వహించారు నేడు జరగబోయే సీతారాముల కళ్యాణా కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ అర్చకులు కోరారు

## త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి



**జాజిరెడ్డిగూడెం మార్చి 26 (ప్రభాత వార్త):**

ఈ వేసవిలో గ్రామాల్లో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాసరావు సూచించారు. గురువారం మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామంలో గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్నతో కలిసి పర్యటించి నీటి ట్యాంకులను పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామంలో నీటి సరఫరా పరిస్థితులపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన చోట వెంటనే చర్యలు తీసుకుని ప్రజలకు తగినంత త్రాగునీరు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈ రమేష్, ఏఈలు నవీన్, మహేష్, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, వార్డు సభ్యులు ముధావత్ తనేష్, సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా సీతారాముల కల్యాణోత్సవ వేడుకలు ప్రారంభం

**చౌటుప్పల్, మార్చి 26 ప్రభాతవార్త**

శ్రీ సీతారాముల కల్యాణ ఉత్సవాల్లో భాగంగా గురువారం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, కలశ స్థాపన, అంకురార్పణ, ధ్వజారోహణ కార్యక్రమం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు పెద్ది సుధాకర్ శర్మ, పెద్ది కిషోర్ శర్మల వేదమంత్రోచ్ఛారణలతో పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి సంధ్యదంపతులు, పురపాలక వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్ శ్రీదేవి, గుర్రం వెంకటేశం, వర్కాల వెన్నెల రవి గౌడ్, తూర్పాటి నరసింహ, 19 వ వార్డు కౌన్సిలర్ పిల్లల మరి మధుసూదన్ అనిత దంపతులు, బొంగు జంగయ్య గౌడ్,16వ వార్డ్ కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాసు గౌడ్, సుర్వి నర్సింహ, గౌడ్ చిక్క నరసింహ, ముత్యాల భూపాల్ రెడ్డి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, బత్తుల శ్రీశైలం, మునుకుంట్ల సత్యనారాయణ, కాసుల వెంకటేష్ గౌడ్, కంచరకుంట్ల వెంకటరెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, బొడిగే బాలకృష్ణ గౌడ్ , బొబ్బిళ్ళ శ్రీరాములు, ఉడుగు మల్లేష్ గౌడ్, డాకోజి లక్ష్మీ ్మనారాయణ, గుజ్జుల రవీందర్ రెడ్డి, భువనగిరి శ్రీనివాస్, వరగంటి బోవయ్య, పెద్ద గోని రమేష్ గౌడ్, దీప రాజు, ఉడుగు రమేష్ గౌడ్, చందగల నాగరాజు గౌడ్, పెద్దగోని



రమేష్ గౌడ్, పస్తం గంగరాములు, చింతల రవీందర్ రెడ్డి, చింతల రాజు రెడ్డి, బొడ్డు రాజేందర్ రెడ్డి, సంగమేశ్వర , వనం ధనుంజయ, మనుకుంట్ల జంగయ్య గౌడ్, పాశం ఆంజనేయులు, బొబ్బిళ్ళ కాళేశ్వర్, బొబ్బిళ్ళ శ్రీనివాస్, నల్ల పర్వతాలు యాదవ్, మహిళా భక్తులు కొసనం అనురాధ, రాజపేట శ్రీలత , అనూష, మామిడి వెంకటమ్మ, దాడి పద్మ, మల్లీశ్వరి తదితర భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ అధ్యక్షుడు బొబ్బిళ్ళ మురళి మాట్లాడుతూ రేపు శుక్రవారం శ్రీరామనవమి సీతారాముల కళ్యాణ ఉత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కళ్యాణ ఉత్సవాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము.

## బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా నిసంగి విద్యాసాగర్

**భువనగిరి రూరల్ మార్చి 26 ప్రభాతవార్త**

భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నిసంగి విద్యాసాగర్, ఉపాధ్యక్షులుగా ఎస్.శారద, ప్రధాన కార్యదర్శిగా మేడబోయిన యాదగిరి, జాయింట్ సెక్రటరీగా ఉడుత సురేష్, సాంస్కృతిక కార్యదర్శిగా ఎం. వసంతరాణి, క్రీడల కార్యదర్శిగా గాదేపాక శంకర్, లైబ్రరరీ సెక్రటరీగా సామ రాజేందర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా పాదరాజు ఉమా శంకర్ రావు, ఏం. రామచంద్రయ్య, పి.సౌమ్య లు ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహణ అధికారి జిట్ట భాస్కర్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన నిసంగి విద్యాసాగర్ మాట్లాడుతూ బార్ అసోసియేషన్ లో న్యాయ వాదుల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు సహాయ సహకారాలు అనునిత్యం అందజేస్తానని తెలిపారు. నా మీద నమ్మకంతో నా ఎన్నికకు సహకరించిన న్యాయవాదుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా న్యాయ వాదులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు అన్ని విధాల కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా నూతనంగా ఏర్పాటు అయ్యే కోర్టు భవనాన్ని త్వరలో పూర్తి చేసేందుకు అందరి సహకారంతో నిధులు సమకూర్చేందుకు కృషి చేస్తానని తెలియజేశారు.ఈ సందర్భంగా భువనగిరి న్యాయవాదులు నిసంగి విద్యాసాగర్ తో పాటు కమిటీ సభ్యులను శాల్వాలతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి న్యాయవాదులు పాల్గొన్నారు.




# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**వర్ధన్నపేట/మార్చి 26 ప్రభాతవా**

వర్ధన్నపేట పట్టణం, మండలం వ్యాప్తంగా రామాలయాలు భక్తిపారవశ్యంతో పులకించిపోతున్నాయి. లోక కళ్యాణార్థం జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని వర్ధన్నపేట మండలంలోని అన్ని గ్రామాలలోని ఆలయాలు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. నేడు ఉదయం అభిజిత్ లగ్నంలో జరగనున్న కల్యాణ వేడుకల కోసం ఉత్సవ సమితి సభ్యులు భారీ ఏర్పాట్లు పూర్తి చేశారు.

**కన్నుల పండువగా ఆలయాల అలంకర**

ముందురోజే పట్టణం మండల కేంద్రంలోని పాటు ఇల్లంద, కట్ర్యాల, ఉప్పరపల్లి, కొత్తపల్లి,ల్యాబర్తి, వెంక ్ట్రావు పల్లి, దమ్మన్నపేట, దివిటిపల్లి, రామవరం తదితర గ్రామాలలోని రామాలయాలను రంగు రంగుల విద్యుత్ దీపాలు, పూల మాలలు మామిడి తోరణాలతో అలంకరించారు. ప్రతి గల్లీలోనూ రామ నామ స్మరణ మార్మోగుతోంది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు చలువ పందిళ్లు వేయించి, మంచినీటి సదుపాయాలను కల్పించారు.ఈ ఏడాది సీతారాముల కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని ఉత్సవ



సమితి సభ్యులు తెలిపారు. కల్యాణం అనంతరం భక్తులకు స్వామివారి ప్రసాదం , తీర్థ వితరణ ఉంటుందని నేడు మధ్యాహ్నం జరగనున్న ఆ సీతారాముల కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరుతున్నారు.

## మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు

**పరకాల మార్చి 26 (ప్రభాత వార్త )**

పరకాల మున్సిపాలిటీ కమిషనర్.. మున్సిపాలిటీ చైర్మన్ ఇంటిపై చూపించిన మీ శ్రద్ధ, పరకాల పట్టణ ప్రజలపై కూడా చూపించాలని బీజేపీ నాయకులు అన్నారు. ఈ మేరకు గురువారం బిజెపి పరకాల పట్టణ శాఖ అధ్య క్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో పరకాల మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందించారు. ఇటీవల పరకాల మున్సిపల్ చైర్మన్ వేల్లంపల్లి రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్నతన సొంత నివాసానికి సిసి రోడ్డు, డ్రైనేజ్ ఆయన ఇంటి వరకే నిర్మించారని, సిసి రోడ్డు ప్రతిపాదన ఎక్కడ నుండి ఎక్కడకు చేశారని ప్రశ్నించారు. సైడ్ డ్రైనేజ్ దాన్ని మొదలు చివర పనులు ప్రారంభించకుండా నే అతని ఇంటి వరకు నిర్మించారని, పరకాల చైర్మన్ అయిన తర్వాత ప్రజల సమస్యలను పట్టించుకోకుండా తన ఇంటి చుట్టూ డ్రైనేజీ కావచ్చు, సిసి రోడ్, డ్రైనేజీ ని ఆగమేఘాలపై నిర్మించడంపై విమర్శలు గుప్పించారు. అనేక ప్రాం తాల్లో సీసీ రోడ్లు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆర్పీ జయంత్ లాల్, దేవునూరి మేఘనాథ్, మాజీ చైర్మన్ రాజభద్రయ్య, మాజీ అధ్యక్షుడు మార్త భిక్షపతి, ఉపాధ్యక్షులు మిడిదొడ్డి నరేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి పాలకుర్తి తిరుపతి, నాయకులు కుంటమల్ల గణేష్, వేముల ఆంజనేయులు, బీరం రాజిరెడ్డి, మహిళా నాయకురాళ్లు వేముల సదారాణి, సంగీత తదితరులు పాల్గొన్నారు.



# చౌటుప్పల్




## చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా తాడూరి పరమేష్

**చౌటుప్పల్, మార్చి 26 ప్రభాతవార్త**



చౌటుప్పల్ బారసోసియేషన్ ఎన్నికల ను గురువారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో 37 మంది న్యాయ వాదులు పాల్గొన్నారు. ఎన్నికలలో అధ్యక్ష పదవికి నిర్వహించిన ఎన్నికల్లో తాడూరి పరమేష్ తన ప్రత్యర్థి వాకిటి నరసింహారెడ్డి పై 17 ఓట్ల తేడాతో గెలుపొందడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా పలమటి మహిపాల్ రెడ్డి తన ప్రత్యర్థి పాల పరమేష్ పై 11 ఓట్ల మెజారిటీ గెలుపొందడం జరిగింది. సహాయ కార్యదర్శిగా మక్తాల నరసింహ ప్రత్యర్థి జంపాల శ్రీశైలం పై 15 ఓట్ల మెజారిటీతో గెలుపొందడం జరిగింది. ఉపాధ్యక్షులుగా పిట్టల బిక్షమయ్య ఏకగ్రీవం, కోశాధికారి అల్లి స్వాతి ఏకగ్రీవం, లైబ్రరీ సెక్రెటరీ నర్రి స్వామి ఏకగ్రీవం, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ దేశ గోని శ్రీశైలం ఏకగ్రీవం, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఎండి. ఖయ్యూం పాషా, పిల్లలమర్రి కిరణ్ ఏకగ్రీవం. ఎన్నికైనట్టు ఎన్నికల రాధాకిషన్ రావు, కానుగుల వెంకటయ్యలు ప్రకటించారు. జరిగింది

## మత్స్యశాఖ సంపద యోజనపై అవగాహన

**మునగాల, మార్చి 26 (ప్రభాత వార్త)**



: మునగాల మండలం ఆకు పాముల గ్రామంలోని రైతు వేదికలో గురువారం నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (నాబార్డ్) ద్వారా లభించే ప్రయోజనాలపై, ప్రధాన మంత్రి మత్స్యశాఖ సంపద యోజనకు సంబంధించి సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మత్స్యకారులకు అందుబాటులో ఉన్న పథకాలు, రుణ సదుపాయాలు, సబ్సిడీలు, ఆధునిక మత్స్యపంపక విధానాలపై వివరంగా అవగాహన కల్పించారు. పథకాల ద్వారా ఆదాయాన్ని ఎలా పెంచుకోవచ్చో అధికారులు, నిర్వాహకులు వివరించారుఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలపై గ్రామీణ స్థాయిలో అవగాహన పెంచితేనే మత్స్యకారులు పూర్తి స్థాయిలో లాభపడతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట 13వ వార్డు గాంధీ నగర్‌కు చెందిన చైర్మన్ బాదరబోయిన సుధాకర్, కార్యదర్శి దువా మల్లేష్, డైరెక్టర్ అర్థాల మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షుడు బంటు ఉప్పలయ్యతో పాటు ఇతర సభ్యులు పాల్గొన్నారు

# మహిళల ఆర్థిక సాధికారతకు మహిళా సమాఖ్య సంఘాలు కీలకం



**కట్టంగూర్, మార్చి 26, ప్రభాతవార్త,**

మహిళల ఆర్థిక సాధికారతకు మహిళా సమాఖ్య సంఘాలు కీలకం అని నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుత్తా మంజుల మాధవరెడ్డి అన్నారు. గురువారం కట్టంగూర్ మండలంలోని ఈ సందర్భంగా మండలంలోని భాస్కర్లాబాయి, పిట్టంపల్లి, ముత్యాలమ్మ గూడెం, దుగిన వెల్లి, నారగూడెం, నల్లకుంట్లబోలు, పందెనపల్లి, మునుకుంట్ల, కలిమెర, కురుమర్తి, గార్లబాయి గూడెం, రామచంద్రాపురం తదితర గ్రామాల్లో నూతనంగా నిర్మించనున్న మహిళా సమాఖ్య సంఘం భవనాల నిర్మాణ పనులకు ఆమె కట్టంగూరు మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించేందుకు సొంత భవనాలు అవసరమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల పెంపు దిశగా కట్టుబడి ఉందని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన ప్రతి పనికి ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో కృషి చేస్తామని, మహిళల సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తహాశీల్దార్ పుష్పలత, ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాశరావు, మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, సంఘ బంధం అధ్యక్షురాలు ఐతగోని ఝాన్సీ నరసింహ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, గుల్లి నరేష్, కొలిపాక సురేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుందారపు వెంకట్ రెడ్డి, ఎడ్ల పెద్ద రాములు, గద్దపాటి దానయ్య, మిట్టపల్లి శివశంకర్, బూరుగు శ్రీను, మాద సైదులు, మర్రి రాజరత్నం, రెడ్డిపల్లి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచల సీతారాములకు కళ్యాణ పట్టు వస్త్రాలు రఘునాథపురం లో తయారీ



**రాజాపేట, మార్చి 26 ప్రభాతవార్త**

భద్రాచలంలో జరుగుతున్న శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవంలో స్వామివారికి అమ్మవారికి మూర్తులకు కావలసిన పట్టు చీరఖి పట్టు పంచలు పట్టు వస్త్రాలు రఘునాథపురం గ్రామంలో నేతన్నలు మగ్గంపైనేసి తయారు చేసారు. ఖిఖి రాజాపేట మండలంఖిఖి నుండి నలుగురు నేత కార్మికులు బొద్దుల విజయ్ఖి నాగరాజుఖి బాలకృష్ణఖి నర్సింహులు వెళ్లి స్వయంగా వారి చేతులతో తయారు చేయడం జరిగింది. ఖిఖి ..ఈ అదృష్టం కల్పించిన దేవస్థానం కమిటీ సభ్యులకుఖిఖి జయ రాములుకు వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ఇంతటి అదృష్టం లభించడం పూర్వజన్మ సుకృతం అని వారు భావించారు. కాగా యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో భద్రాచల రామయ్య కళ్యాణానికి పట్టు వస్త్రాలు తయారు చేయడం పట్ల రాజపేట మండల వాసులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సదరు నేతన్నలు భద్రాచలంలోనే ఈ పట్టు వస్త్రాలు నేసినట్లు చెప్పారు

# యాదగిరిగుట్ట ప్రధానార్చకులకు ఉజ్వల ఉగాది స్వర్ణ నంది పురస్కారం



**యాదగిరిగుట్ట మార్చ్ 26 (ప్రభాత వార్త**

):యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు సురేంద్రాచార్యులను ఉజ్వల సాంస్కృతిక సామాజిక స్వచ్ఛంద సేవా సంస్థ ఉజ్వల ఉగాది స్పందనంది పురస్కారంతో సత్కరించారు. ఈ పురస్కారం ప్రతి సంవత్సరం మాదిరి గా ఈ సంవత్సరం ఈ సంస్థ ఆధ్వర్యంలో పురస్కారాలు 2026 వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగానే యాదాద్రి దేవస్థానం ఆలయ ప్రధాన అర్చకులకు ఈ పురస్కారం లభించినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు.

# మంత్రి సీతక్కను కలిసిన అంగన్వాడి యూనియన్ నాయకులు



**నర్సంపేట, మార్చి 26, ప్రభాతవార్త**

అంగన్వాడీ కేంద్రాలకు ఒక పూట నిర్వహణ కోసం జీవో వెంటనే విడుదల చేయాలని కోరుతూ మహిళా అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖా మాత్యులు సీతక్కని హైదరాబాదులోని ప్రజా భవన్‌లో తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్( బిఆర్‌టియు) రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి నేతృత్వంలో ప్రతినిధి బృందం కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం జాయింట్ మీటింగ్ పెడతామని, ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో 5 సంవత్సరాలలోపు పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నా మని, ప్రభుత్వ పాఠశాలవలె అంగన్వాడి కేంద్రాలకు కూడా ఒక పూట నిర్వహించుకో వడానికి జీవో జారీ చేయాలని మే నెలలో టిహెచ్ఆర్ ఇవ్వడానికి అనుమతి ఇచ్చి మే నెల మొత్తం సెలవులు ఇవ్వాలని కోరారు. 2024-25 సంవత్సరంలో రిటైర్మెంట్ అయిన టీచర్స్ అండ్ హెల్పర్స్ కు రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్స్ సౌకర్యం వెంటనే చెల్లించాలి అని, ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్ అండ్ ఆయా పోస్టులను వెంట నే భర్తీ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ టీచర్స్‌కి ఇచ్చిన మాట ప్రకారం 18 వేల వేతనం అమలు చేయాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని మరోసారి విజ్ఞప్తి చేశారు. మంత్రిని కలిసిన అనంతరం మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో జెడి అడ్మిన్ అకేశ్వర్ రావు, జెడి మోతిని కలిసి సమస్యల గురించి చర్చించడం జరిగింది. మంత్రిని అధికారులను కలిసిన వారిలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. రమా తార, కోశాధికారి ఎం. వేదవతి, రాష్ట్ర నాయకులు ఎల్లమ్మ, రజిత, శిరీష ఉన్నారు.

# పూరేనా మూలమలుపు.. యమపురికి పిలుపు....



**మర్రిగూడ, మార్చి 26, ప్రభాతవార్త :**

ఇటీవల వరుస రోడ్డు ప్రమాదాలలో జరుగుతున్న భయానక మైనటువంటి పూరెనా గుట్ట మూలమలుపు యమపురికి పిలుపునిస్తుంది అనేదానికి సందేహంలేదు. మర్రిగూడ మండలంలో అత్యధికంగా రామ్‌రెడ్డిపల్లి, ఎరుగండ్లపల్లి శివారులో ఉన్న పూరేనగుట్ట మూలమలుపు రోడ్డు ప్రమాదాలలో వాహనచోదకులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. గతంలో ఈ మూలమలుపులో మరణించిన, తీవ్ర గాయాలైన వారిసంఖ్య కోకొల్లలుకాగా ఆస్పత్రుల పాలైన క్షతగాత్రులు అనేకం. ఆర్ అండ్ బి అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికి కూడా నిమ్మకు నీరెత్తి వ్యవహరించడం వారి విధి నిర్వహణకు, నిరక్ష య వైఖరికి తార్కాణం. ఆర్ అండ్ బి అధికారులు తక్షణం నిద్ర మత్తులో నుంచి వీడి ఈ మూలమలుపులో ప్రమాద సూచికలను లేదా స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటుచేసి ప్రమాద ఘంటికలు మునుముందు జరగకుండా కాపాడాల్సిన బాధ్యత ఆర్‌అండ్‌బి అధికారులపై ఉందని, సంబంధిత అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని మర్రిగూడ మండల ప్రజలు కోరుతున్నారు.

# ధర్మ బిక్షం పేదల పక్షం



**మర్రిగూడ, మార్చి 26, ప్రభాతవార్త :**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు బొమ్మగాని ధర్మ బిక్షం 15వ వర్ధంతి సందర్భంగా మర్రిగూడ మండల కేంద్రంలోనీ ఆయన చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మండల కన్వీనర్ బుర్ర శేఖర్ మాట్లాడుతూ ధర్మ బిక్షం నైజాం ప్రభుత్వాన్ని గద్దె దించడంలో కీలక పాత్ర వహించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థి దశలోనే అనేక ఉద్యమాలకు రూపకల్పన చేసిన ధర్మ భిక్షం పేద ప్రజల పెన్నిధిగా పేరుగాంచారని ఆయన అన్నారు. ధర్మ బిక్షం శాసన సభ్యునిగా, పార్లమెంట్ సభ్యునిగా ప్రజలకు సేవ చేయడం జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా గీత కార్మిక ఉద్యమాన్ని నిర్మించడం జరిగిందని, ఆయన బాటలో విద్యార్థులు, యువకులు వేలాదిమంది కమ్యూనిస్టు పార్టీకి ఆకర్షితులు అయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈదుల బిక్షంరెడ్డి, గీత పనివారలసంఘం జిల్లా సహాయ కార్యదర్శిఎరుకల నిరంజన్, సిపిఐ మండల నాయకులు అయితగోని వెంకటయ్య, వేముల సత్తయ్య, కర్నాటి అంజయ్య, ఎరుకల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయం లో ప్రత్యేక పూజలు

**రాజాపేట మార్చి 26 ప్రభాతవా**



రఘునాథపురం లోన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం ద ేవా ల య నిర్మాణ దాతలు చైర్మన్ చింతక్నిది రామ దాసు 77 వ జన్మదినం గోత్రనామాలతో ఆలయ అర్చకులు చక్రవర్తుల శ్రీనివాస్ చార్యులు శ్రీ స్వామివారికి అమ్మవార్లకు శతనామార్చనలు ప్రత్యే క పూజలు నిర్వహించారు శ్రీ స్వామివారికి అమ్మవార్లకు నైవేద్యలు నివేదనలు చేసి పుట్టినరోజు సందర్భంగా భక్తులకు పంపిణీ చేశారు ఆలయ వైస్ చైర్మన్ రాచకొండ స్వామి, ఆలయ కమిటీ సభ్యులు భోగ లక్ష్మీనారాయణ, బొద్దుల వెంకటేశం, మాజీ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్ కుమార్ సామల భాస్కర్ , వల్లకాటి బాబురావు, కటకం సంతోష్ ,బింగి శివరాజ్, ఉప్పల రమేష్, చేన్న బాల సిద్ధులు, చింతపండు శ్రీధర్ రావు, భోగా ధనంజయ లు, గ్రామ ప్రముఖులు ప్రజాప్రతినిధులు భక్తులు, తదితరులు చింతకింది రామదాసు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు,

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సత్వరంమే పూర్తి చేయాలి

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:





జిల్లా లో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లో ఉన్న మౌళిక వసతుల పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం మినీ మీటింగ్ హల్ లో భువనగిరి మండలంలోని సింగన్నగూడెం, బీబీనగర్, వంగపల్లి, నారాయణపూర్, పోచంపల్లి, జిబిలకపల్లి లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మౌళిక వసతులపై జిల్లా కలెక్టర్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, హౌసింగ్ అధికారులతో కలిసి సమీక్షి ంచారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ డబుల్ బెడ్, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ఇంకా ఏఏ పనులు పెండింగ్ లో ఉన్నాయని , ప్రస్తుతం జరుగుతున్న పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు . అన్ని పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని,ప్రతి ఇంటికి సంబంధించిన పనులను త్వరగా పూర్తిచేసి ఉపయోగం లోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమం లో హౌసింగ్ పి . డి శ్రీ రాములు, ఆర్ అండ్ బి అధికారి సరిత మరియు పి ఆర్. ఈ ఈ దాసయ్య సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌పై మున్సిపల్ కమిషనర్లతో సమీ ౹౦ శాతంగ్రీన్ బడ్జెట్ కేటాయింపు తప్పనిసరి

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:



జిల్లాలోని అన్ని పురపాలక సంఘాల బడ్జెట్ రూపకల్పనపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎ. భాస్కర్ రావు ఆధ్వర్యంలో గురువారం కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సి పల్ కమిషనర్లకు పలు ముఖ్య మార్గదర్శకాలు జారీ చేశారు.ప్రతి పురపాలక సంఘం తమ బడ్జెట్‌లో కనీసం 10 శాతం నిధులను గ్రీన్ బడ్జెట్‌కు కేటాయించాలని స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే చర్యలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అలాగే అభివృద్ధి పనులు, నిర్వహణ కార్యక్రమాలు, ఉద్యోగుల వేతనాలు వంటి అన్ని విభాగాలకు సమతుల్యంగా నిధుల కేటాయింపు ఉండాలని పేర్కొన్నారు.బడ్జెట్ ఆమోద ప్రక్రియలో కౌన్సిల్ సభ్యులను సంప్రదించి సమావేశాలు నిర్వహించాల్సిన బాధ్యత కమిషనర్లపై ఉందని తెలిపారు. తీసుకున్న నిర్ణయాలపై సమగ్ర నివేదికలను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని పురపాలక సంఘాల కమిషనర్లు, మేనేజర్లు, అకౌంటెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో బియ్యం వ్యాపారీ నివాసంలో ఢిల్లీ హైకోర్టు బృందం తనిఖీలు



మిర్యాలగూడ, మార్చి 26 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలో బియ్యం వ్యాపారి ఇంట్లో గురువారం ఢిల్లీలోని హైకోర్టు అడ్వకేట్ జనరల్ బృందం తనిఖీ కలకలం రేపింది. స్థానికుల సమాచారం మేరకు మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రముఖ బియ్యం వ్యాపారి చీదళ్ళ గోపి ఇంట్లో ,వ్యాపార కార్యాలయం తదితర ప్రాంతాలలో ఢిల్లీ హైకోర్టు అడ్వకేట్ జనరల్ ప్రతినిధులు గురువారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. రాష్ట్రంలలో పలురకాల బియ్యం బస్తాల బ్రాండ్లను నకిలీవి ముద్రించి వ్యాపారం సాగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే బస్తాల ముద్రణలకు ఎలాంటి అనుమతులు లేకుండా దేశంలోని వివిధ రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నట్లుగా ఆయనపై ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి . దీంతో కర్ణాటక తమిళనాడు, తెలంగాణకు చెందిన పలువురు బియ్యం బ్రాండెడ్ వ్యాపారులు ఢిల్లీ హైకోర్టులో గోపి పై ఫిర్యాదులు చేశారు. ఫిర్యాధుపై విచారణ ప్రారంభించిన హైకోర్టు ప్రత్యేకంగా అడ్వకేట్ జనరల్ లను నియమించి తనిఖీలకు ఆదేశించారు.దీంతో ఢిల్లీ హైకోర్టు నుంచి వచ్చిన బృందం ప్రతినిధులు ఒకటో పట్టణ సీఐ నాగభూషణ్ రావు ను కలిసి పోలీసుల ఎస్కార్ట్ సహాయంతో తనిఖీలు చేపట్టారు. గోపికి చెందిన పట్టణంలోని బ్లూవేల్ ప్యాలెస్ తో పాటు రెడ్డి కాలనీలో ఆయన నివాసంతో పాటు వ్యాపార సంస్థల్లో తనిఖీలు చేశారు.తనిఖీల లో ఎఫ్ సి ఐ సమీపంలో బ్రాండెడ్ బస్తాలను ముద్రిస్తున్న పరిశ్రమలో విస్తృతంగా తనిఖీలు చేసి పలు బ్రాండ్లకు సంబంధించిన బస్తాలను వారు స్వాధీనం చేసుకున్నారు.అంతేకాకుండా పిడుగురాళ్లలోని మరో బస్తాల ముద్రించే కేంద్రంలో ప్రధానంగా మిర్యాలగూడకు చెందిన బ్రాండ్ల బస్తాలను ముద్రిస్తున్నట్టు వారు గుర్తించారు. ఢిల్లీలోని హై ఆడ్వకేట్ జనరల్ బృందం బియ్యం వ్యాపారిపై తనిఖీల చేయడం పట్టణంలో బియ్యం వ్యాపారులలో చర్చనీయాంశంగా మారింది.

# ఆరోగ్య రంగంలో భారీ నిరక్ష్యం

...నిలిచిపోయిన రూ.8.16 కోట్ల బిల్లులు
అర్ధాంతరంగా ఆగిపోయిన సబ్ సెంటర్ భవననిర్మాణాలు
ఇరుకు గదులు,అద్దె భవనాల్లో కొనసాగుతున్నవైద్య సేవలు
సమస్యల లోగిళ్ళలో సబ్ సెంటర్లు
చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం
గాడి తప్పుతున్న ప్రభుత్వ లక్ష ్యం

యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలో గ్రామీణ ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష ్యంతో చేపట్టిన సబ్ సెంటర్ భవనాల నిర్మాణాలు తీవ్ర నిరక్ష్యానికి గురై అర్ధాంతరంగా నిలిచిపోయాయి. రూ.11 కోట్ల వ్యయంతో 55 సబ్ సెంటర్ భవనాల నిర్మాణానికి నిధులు కేటాయించినప్పటికీ, ఇప్పటివరకు కేవలం రూ.2.83 కోట్లే విడుదల కావడంతో మిగిలిన రూ.8.16 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉండిపోయాయి. దీనితో కాంట్రాక్టర్లు పనులు పూర్తిగా నిలిపివేయడం పరిస్థితిని మరింత విషమం చేసింది.జిల్లాలో అనేక గ్రామాల్లో భవనాలు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో నిర్మాణ సామగ్రి పాడవుతుండగా, పూర్తయిన భవనాలకు కూడా బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నారు. టీఎస్ఎంఎస్ఐడీసీ, టీఎస్ఈడబ్ల్యూఐడీసీ, ఆర్!!బీ శాఖల సమన్వయ లోపం, బిల్లుల ఆమోదంలో జాప్యం ఈ పరిస్థితికి ప్రధాన కారణాలుగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇదిలా ఉండగా, సబ్ సెంటర్లు తాత్కాలికంగా అద్దె గదుల్లో, ఇరుకు ప్రదేశాల్లో కొనసాగుతుండటం గ్రామీణ ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. గర్భిణీలు, బాలింతలు, వృద్ధులు ప్రాథమిక వైద్య సేవలు పొందడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. టీకాలు, పరీక్షలు, అత్యవసర సేవలు పూర్తిస్థాయిలో అందకపోవడం ఆందోళన కలిగిస్తోంది.కొన్ని సబ్ సెంటర్లలో కనీస వసతులు కూడా లేకపోవడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. తాగునీరు, మరుగుదొడ్లు లేకపోవడంతో పాటు వైద్య సిబ్బంది కొరత కూడా తీవ్రంగా కనిపిస్తోంది. వైద్యులు అందుబాటులో లేకపోవడంతో చిన్న అనారోగ్యాలకే ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోంది. దీంతో గ్రామీణ ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడుతోంది.ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించామని ప్రకటించినప్పటికీ, వాటి వినియోగంలో పారదర్శకత లేకపోవడం, చెల్లింపుల్లో నిరక్ష ్యం ప్రజల్లో ఆగ్రహాన్ని రగిలిస్తోంది. సబ్ సెంటర్ నిర్మాణాలు పూర్తికాకపోవడంతో గ్రామీణ ఆరోగ్య వ్యవస్థ గాడి తప్పుతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఈ పరిస్థితిపై వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులను విడుదల చేసి, నిర్మాణ పనులను పునఃప్రారంభించాలని ప్రజలు, ప్రజాప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే గ్రామీణ ఆరోగ్య సేవలు పూర్తిగా కుప్పకూలే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

## గట్టు మైసమ్మ గుడిని అభివృద్ధి చేస్తా

ఆలేరు ఎమ్మెల్యే బీ గుడి చుట్టూ సిసి రోడ్డు వేయించిన: ఎమ్మెల్యే

బొమ్మలరామారం మార్చి 26 ప్రభార్తవార్త :



కొంగుబంగారంగా కొలిచే మండల కేంద్ర శివారులో ఉన్న గట్టు మైసమ్మ తల్లి గుడి ని అభివృద్ధి చేస్తానని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం గట్టు మైసమ్మ తల్లి దగ్గర సీసీ రోడ్డును ఆయన కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు అనంతరం మాట్లాడుతూ ఈనెల 30న దేవస్థాన కమిటీ మరియు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగే గట్టు మైసమ్మ జాతరను దృష్టిలో పెట్టుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గుడి చుట్టూ సిసి రోడ్డు వేయాలని భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అద్దమడుగు రాజేష్ పైలెట్. గ్రామ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు సాదుల ప్రవీణ్ కాంగ్రెస్ నాయకులు అడిగారుని వెంటనే వెయ్యమని కాంట్రాక్టర్ చెప్పానని సాయంత్రం లోపు సీసీ రోడ్డు వేయాలని చెప్పగానే వేశారు అని అయినా ఆయన అన్నారు. అనంతరం నూతన దేవస్థాన కమిటీ తో కలిసి మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కట్ట ఉమాదేవి శ్రీకాంత్ గౌడ్. దేవస్థాన కమిటీ చైర్మన్ రాంపల్లి వెంకటేష్ గౌడ్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సింగిడి మల్లేశం. ఉప సర్పంచ్ ఎల్లబోయిన జంగయ్య. వార్డు సభ్యులు. దేవస్థాన కమిటీ మెంబర్లు. కాంగ్రెస్ నాయకులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## భువనగిరిలో బాలునిపై వీధి కుక్కల దాడి

### ప్రాణాపాయ స్థితిలో బాలుడు

భువనగిరి రూరల్ మార్చి 26 ప్రభాతవార్త



భువనగిరి పట్టణ కేంద్రంలోన వీధి కుక్కల దాడిలో బాలుడు తీవ్రంగా గాయపడిన సంఘటన తారకరామ నగర్లో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలిలా ప్రియాంష్ అనే 3 సంవత్సరాల బాలునిపై వీధి కుక్కల దాడి చేయడంతో స్థానికుల సహాయంతో బాలుడుని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా డాక్టర్లు ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం హైదరాబాదుకు తం లించారు. ప్రభు త్వ ఆసు పత్రి వద్ద నిరసన వ్యక్తం చేసిన వార్డ్ ప్రజలు బాలునిపై కుక్కల దాడికి నిరసనగా వార్డ్ ప్రజలు ప్రభుత్వఆసుపత్రి వద్ద రాస్తారోకో చేశారు. వీధి కుక్కలతో ప్రజలు భయాందోళనకు గురి అవుతున్నారని పలుమార్లు విన్నవించుకున్నప్పటికీ చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాస్తారోకోతో పట్టణంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. పట్టణ పోలీసులు సర్ది చెప్పి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.